వాయిస్ అఫ్ ప్రజలు

# వాయిస్ టుడే

TGTEL/25/A2649

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

గురువారం, జనవరి 8, 2026

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## గ్రీన్‌లాండ్‌ను కొనేస్తాం.. స్పష్టం చేసిన వైట్‌హౌస్

ఆర్కిటిక్ ప్రాంతంలోని గ్రీన్‌లాండ్‌ను కొనుగోలు చేసే అంశం తమ ప్రభుత్వంలో చురుగ్గా పరిశీలనలో ఉందని వైట్‌హౌస్ స్పష్టం చేసింది. రష్యా, చైనాల కార్యకలాపాలను అడ్డుకోవడంలో గ్రీన్‌లాండ్ వ్యూహాత్మకంగా చాలా కీలకమని, అందుకే ఈ ప్రతిపాదనపై చర్చలు జరుగుతున్నాయని బుధవారం వెల్లడించింది. ఈ కొనుగోలుపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఆయన జాతీయ భద్రతా బృందం మధ్య తీవ్రస్థాయిలో చర్చలు జరుగుతున్నట్లు తెలిపింది.






## కేపీహెచ్‌బీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో భారీ చోరీ

- సర్దార్ పటేల్ నగర్‌లో ఉన్న ఆలయంలో చోరీ
- అర్ధరాత్రి ఆలయంలోకి ప్రవేశించిన దొంగలు
- రూ. 50 లక్షల విలువైన వెండి ఆభరణాల చోరీ

## తెలంగాణలో 20మంది ఐపీఎస్‌ల బదిలీ

- 4 కమిషనరేట్లలో జోన్ల పునర్వ్యవస్థీకరణ
- డీసీపీ స్థాయిలో కీలక నియామకాలు
- ఫ్యూచర్ సిటీపై ప్రత్యేక దృష్టి
- పట్టణ భద్రతకు కొత్త వ్యూహం
- సీఎస్ ఉత్తర్వులతో అమల్లోకి మార్పులు






## సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడికి
# సిట్ నోటీసులు

- కొండల్‌రెడ్డి ఫోనూ ట్యాప్!
- నేడు కార్యాలయానికి వచ్చి వాంగ్మూలం ఇవ్వాలని పిలుపు
- మరికొందరినీ విచారణకు పిలిచిన దర్యాప్తు అధికారి

హైదరాబాద్: అక్రమ ఫోన్ ట్యాపింగ్ కేసును దర్యాప్తు చేస్తున్న సిట్ దూకుడు పెంచింది. ఈ వ్యవహారంలో బాధితులతో పాటు రాజకీయ నాయకులు, వారి సంబంధీకుల నుంచీ వాంగ్మూలాలు సేకరిస్తోంది. ఇందులో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడు కొండల్‌రెడ్డికి కూడా బుధవారం నోటీసులు జారీ చేసింది. గురువారం ఉదయం 11కి సిట్ కార్యాలయానికి వచ్చి వాంగ్మూలం ఇవ్వాల్సిందిగా కోరింది. మరోపక్క బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు చిరుమర్తి లింగయ్య, జైపాల్ యాదవ్‌లతో పాటు ప్రస్తుత ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కుమారుడు సందీప్ రావు,

(మిగతా 2వ పేజీలో)

# మున్సిపల్ ఎన్నికల వేడి

- పట్టణాల్లో రాజకీయ కదలికలు వేగం
- 12న తుది ఓటర్ల జాబితా విడుదల
- రిజర్వేషన్ల ఖరారుపై అధికారుల కసరత్తు
- 117 మున్సిపాల్టీలు, 6 కార్పొరేషన్లకు సిద్ధం
- ఫిబ్రవరిలో పోలింగ్ జరిగే సూచనలు
- రాష్ట్ర ఎన్నికల సంఘం పర్యవేక్షణ
- నోటిఫికేషన్‌కు రంగం సిద్ధం



హైదరాబాద్: తెలంగాణలో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు రంగం వేడెక్కుతోంది. రాష్ట్రవ్యాప్తంగా గడువు ముగిసిన మున్సిపాల్టీలు, కార్పొరేషన్లకు ఎన్నికలు నిర్వహించేందుకు పురపాలక శాఖతో పాటు రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లను ముమ్మరం చేశాయి. రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తయిన వెంటనే ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయాలని ప్రభుత్వం భావిస్తున్న నేపథ్యంలో అధికార యంత్రాంగం వేగం పెంచింది. ఇప్పటికే ఓటర్ల జాబితాల తయారీ కీలక దశకు చేరుకుంది. రాష్ట్రంలో గడువు ముగిసిన 117 మున్సిపాల్టీలు, 6 కార్పొరేషన్లకు ఎన్నికలు నిర్వహించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. మరోవైపు ఇంకా గడువు ముగియని నాలుగు మున్సిపాల్టీలు, జీహెచ్‌ఎంసీని ఈ ఎన్నికల నుంచి మినహాయించారు. బాహ్య వలయ రహదారి పరిధిలోని మున్సిపాల్టీల విలీనంతో జీహెచ్‌ఎంసీ పరిధి పెరగడం, నగరాన్ని మూడు భాగాలుగా విభజించాలన్న ప్రతిపాదనలు పెండింగ్‌లో ఉండటంతో అక్కడ ఎన్నికలు వాయిదా పడ్డాయి. ఈ నెల ఒకటిన ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేసిన అధికారులు ప్రస్తుతం అభ్యంతరాల పరిశీలనలో నిమగ్నమయ్యారు. అన్ని అభ్యంతరాలపై నిర్ణయం తీసుకున్న తర్వాత ఈ నెల 12న తుది ఓటర్ల జాబితాను ప్రచురించనున్నారు. ఆ తరువాత ఎన్నికల నోటిఫికేషన్‌ను ఈ నెల 20న విడుదల చేసే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఎన్నికలు ఫిబ్రవరి రెండో వారంలో జరిగే సూచనలు కనిపిస్తున్నాయి. రిజర్వేషన్ల ఖరారు మొత్తం ఎన్నికల

(మిగతా 2వ పేజీలో)

## ట్రైబ్యునల్లో తేలాలి.. ప్రాజెక్టులు అప్పగించాలి

- బ్రిజేష్‌కుమార్ ట్రైబ్యునల్ తీర్పు తర్వాతే టెలిమెట్రీల ఏర్పాట్లు
- ప్రాజెక్టుల అప్పగింతపై న్యాయ వివాదాలు కొనసాగుతున్నాయని స్పష్టం
- టెలిమెట్రీల ప్రతిపాదనకు తెలంగాణ అనుకూలం, ఏపీ వ్యతిరేకం
- తెలంగాణ ఇచ్చిన రూ.4.18 కోట్లు బోర్డు నిర్వహణకే వినియోగం
- రెండు రాష్ట్రాలు బడ్జెట్ విడుదల చేయాలని కృష్ణా బోర్డు ఆదేశం
- ఈ నెలాఖరున కేఆర్ఎంబీ సర్వసభ్య సమావేశానికి యోచన



హైదరాబాద్: కృష్ణా జలాల పంపిణీపై బ్రిజేష్‌కుమార్ ట్రైబ్యునల్ (కేడబ్ల్యూడీటీ–2) విచారణ పూర్తయి నీటి కేటాయింపులు ఖరారై, ఉమ్మడి ప్రాజెక్టులను బోర్డుకు అప్పగించిన తర్వాతే పరీవాహకంలో ప్రవాహాలను లెక్కించేందుకు టెలిమెట్రీ పరికరాల ఏర్పాటు సాధ్యమని కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) స్పష్టం చేసింది. కీలకమైన ఈ అంశాలపై న్యాయ విచారణలు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రస్తుతం ఎలాంటి నిర్ణయం తీసుకునే పరిస్థితి లేదని తెలిపింది. ఈ మేరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు వేర్వేరుగా లేఖలు పంపింది. గత ఏడాది జనవరిలో జరిగిన కేఆర్ఎంబీ 19వ సమావేశంలో టెలిమెట్రీల ఏర్పాటుకు కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. బోర్డు నిర్వహణకు అవసరమైన నిధులను ఏపీ, తెలంగాణ రెండూ చెల్లించేందుకు అంగీకరించాయి. అయితే టెలిమెట్రీల ఏర్పాటుకు ఏపీ అభ్యంతరం తెలపడంతో, ఏపీ వాటాను కూడా కలిపి చెల్లిస్తామని

(మిగతా 2వ పేజీలో)



## రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు
# ఏప్రిల్ నుంచి

- రాజకీయాలకతీతంగా పేదలందరికీ ఇస్తాం
- మోడల్ కాలనీ ఇళ్ల ప్రారంభంలో పొంగులేటి
- నీటి హక్కులపై రాజీ ప్రసక్తే లేదు: ఉత్తమ్

హుజూర్‌నగర్, జనవరి 7 : ఏప్రిల్ నుంచి రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి, పేదలకు అందిస్తామని గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా రూ.23 వేల కోట్లతో 23 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మించామని చెప్పారు. రాజకీయాలకతీతంగా పేదలందరికీ ఇళ్లు ఇస్తామని పేర్కొన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ పట్టణంలోని ఫణిగిరి గట్టు వద్ద నిర్మాణంలో ఉన్న మోడల్ కాలనీ ఇళ్లను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం గులాబీ నేతలకు మాత్రమే ఇళ్లు ఇచ్చిందని ఆరోపించారు. పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తోందన్నారు. పేదల కోసం ఇళ్లు కడితే

(మిగతా 2వ పేజీలో)

## ఖమ్మం జిల్లాకు ముగ్గురు మంత్రులు చేసింది సున్నా

- రైతులకు కనీసం యూరియా బస్తా కూడా ఇవ్వలేరు
- వచ్చే ఎన్నికల్లో ఖమ్మంలో ఏడెనిమిది స్థానాలు గెలుస్తాం
- మరింత ఐక్యంగా పనిచేస్తే పదికి పది గెలుచుకుంటం
- రాహుల్‌కు 6 వేల కోట్లిచ్చుకుంటే రేవంత్ పోస్టు ఊస్ట్
- గ్యారెంటీ కార్డు ఎక్కడ భద్రపర్చుకోవాలో భట్టి చెప్పాలి
- ఖమ్మం సభలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



ఖమ్మం, జనవరి 7 : ఖమ్మం జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు 30% చొప్పున కమీషన్లు తీసుకుంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు తీవ్ర ఆరోపణలు చేశారు. 'బాంబులేటి'కి 30% టాక్స్ కట్టాల్సిందేనని, ఆయన దగ్గరికి ఏ భూ పంచాయితీ వెళ్లినా, దాని విలువలో 30% అడుగుతున్నారని విమర్శించారు. మరో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా అదే పనిలో ఉన్నారని దుయ్యబట్టారు. జిల్లాలో ముగ్గురు మోసగాళ్లు ఉన్నారని, వీరికి అసలైన నాయకుడు అలీబాబా వీరిపైన ఉన్నారని విమర్శించారు. ముగ్గురు మంత్రుల్లో ఏ ఒకరూ జిల్లాకు పనికొచ్చే పనులు చేయడం లేదని, కనీసం రైతులకు యూరియా బస్తా కూడా ఇవ్వడం లేదని దుయ్యబట్టారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో ఖమ్మం జిల్లాలో ద

(మిగతా 2వ పేజీలో)

వాయిస్ టుడే

గురువారం, జనవరి 8, 2026

# ఖమ్మం జిల్లాకు ముగ్గురు మంత్రులు చేసింది సున్నా



బీఆర్ఎస్ మద్దతుతో గెలిచిన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో బుధవారం జరిగిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఓటమికి రంగం సిద్ధమైందనే విషయాన్ని గ్రామ పంచాయతీ ఎన్నికలు స్పష్టం చేశాయని చెప్పారు. పంచాయతీ ఎన్నికల్లో క్వార్టర్ ఫైనల్ ఫలితాలు వచ్చాయని, ఇక పురపాలక, ప్రాదేశిక ఎన్నికల్లో సెమీఫైనల్ ఫలితాలు వస్తాయని, ఆ తర్వాత జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఫైనల్ ఫలితాలు వస్తాయని చెప్పారు. బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత, ఆగ్రహం కనిపిస్తున్నాయని స్పష్టంచేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనూ 7-8 స్థానాలు బీఆర్ఎస్ గెలుచుకుంటుందని, నేతలందరూ మరింత ఐక్యంగా కష్టపడితే పదికి పది స్థానాలూ గెలుస్తామని ధీమా వ్యక్తంచేశారు. షాపుల్లో యూరియా లేకుండా, యాప్ తెచ్చినా, కార్డు తెచ్చినా ప్రయోజనమేమిటని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులున్నా యూరియా కట్ట కూడా రైతులకు ఇప్పించలేకపోయారని అన్నారు. తమ బాధను ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదంటూ పాలేరు నియోజకవర్గ రైతు ఒకరు స్వయంగా తనతో మాట్లాడిన విషయాన్నే చెప్తున్నానని కేటీఆర్ వివరించారు.

**గ్యారెంటీ కార్డు ఎక్కడ దాచుకోవాలి?**

'గ్యారెంటు కార్డును భద్రంగా భద్రపర్చుకోండి. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే కార్డులోని హామీలన్నింటినీ అమలు చేస్తాం' అంటూ నాడు డిప్యూటీ సీఎం భట్టి మాట ఇచ్చారని కేటీఆర్ గుర్తుచేశారు. మరి ఇప్పుడు రెండేండ్లయినా ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. ఇప్పుడు ఆ కార్డును ఎక్కడ దాచుకోవాలని ప్రశ్నించారు. కాంగ్రెస్‌ది సర్వభ్రష్ట ప్రభుత్వమని కేటీఆర్ మండిపడ్డారు.

**అభివృద్ధి, పెట్టుబడి కోసమే అప్పులు**

కేసీఆర్ ప్రభుత్వం అప్పు చేసిన మాట నిజమేనని, కానీ అది తెలంగాణ అభివృద్ధి కోసం, సంపద సృష్టికి, సంక్షమానికి ఉపయోగించా రని వివరించారు. కేసీఆర్ చేసిన అప్పు రూ.2.87 లక్షల కోట్లని కేంద్రం చెప్తుంటే.. రూ.6 లక్షల కోట్లంటూ భట్టి, రూ.7 లక్షల కోట్లంటూ తుమ్మల, రూ.8 లక్షల కోట్లంటూ బాంబులేటి, రూ.10 లక్షల కోట్లంటూ రేవంత్‌రెడ్డి అడ్డగోలుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. మరి, కాంగ్రెస్ రెండేండ్ల పాలనలో అప్పుగా తెచ్చిన 2 లక్షల కోట్లు ఎకడికెళ్లాయని ప్రశ్నించారు.

**ఆంధ్రాలో చదివితే తప్పు.. అల్లుడైతే ఒప్పా?**

'1991లో గుంటూరులోని రావు రత్తయ్య కాలేజీలో ఇంటర్ చదువుకున్నాను. నేనైతే ఆంధ్రాలో చదువుకోవద్దు. ఆయన మాత్రం అదే ఆంధ్రాలోని భీమవరం నుంచి అల్లుడిని తెచ్చుకోవచ్చా' అంటూ కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఖమ్మం జిల్లాకు చెందిన బాంబులేటి మంత్రి దీపావళికి బాంబులు వేస్తానని అన్నాడని, ఇప్పటికే రెండు దీపావళులు వెళ్లాయని గుర్తుచేశారు. ఆయన మాత్రం అదానీ, మోదీ కాళ్లు పట్టుకొని ఈడీ కేసులు లేకుండా బీజేపీలో చేరతానంటూ దండం పెడుతున్నారని విమర్శించారు. మరో మంత్రి కార్పొరేటర్ల ఇండ్ల చుట్టూ తిరుగుతున్నారని, తాను ఇకడికి వస్తుంటే ముగ్గురు బీఆర్ఎస్ కార్పొరేటర్లను తీసుకెళ్లి సీఎం రేవంత్ దగ్గర కూర్చోబెట్టారని మండిపడ్డారు. 'ప్రజలు అనుకుంటే మీరు ఎంతమందిని ఎత్తుకొని వెళ్లినా పీకేది ఏమీ లేద'ని స్పష్టంచేశారు. తాము కొత్తవారికి అవకాశం ఇస్తామని, కొత్త నాయకులకు తయారుచేస్తామని చెప్పారు. ఖమ్మంలో మున్నేరు కరకట్ట పనులు, కేబుల్ బ్రిడ్జి పనులు, రహదారులు, జంక్షన్ లభివృద్ధి, కొత్త బస్టాండు, మున్సిపల్ ఆఫీస్, ఐటీ హబ్ లాంటి అభివృద్ధి పనులను చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేని వివరించారు. ఇవన్నీ తన హయాంలో జరుగుతున్నట్టు తుమ్మల చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు.

**ఈస్ట్‌మన్ కలర్‌లో సినిమా..**

కాంగ్రెస్ నాయకులు ప్రజలకు ఈస్ట్‌మన్ కలర్‌లో సినిమా చూపించారని కేటీఆర్ విమర్శించారు. 'అది చేస్తాం.. ఇది చేస్తాం..' అంటూ హామీలు ఇచ్చి రెండేండ్లు అవుతున్నదని కానీ, ఖమ్మంకు ఇంతవరకు చేసిందేమీ లేదని విమర్శించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏడున్నర లక్షల ఎకరాలకు నీళ్లు ఇవ్వాలనే ఉద్దేశంతో సీతారామ ఎత్తిపోతల పథకాన్ని కేసీఆర్ అద్భుతంగా డిజైన్ చేశారని గుర్తుచేశారు. 90% పనులు కేసీఆర్ పూర్తి చేశారని, 2023 డిసెంబర్ రెండో తేదీన మనం దిగిపోయే నాటికి కట్టిన ఇల్లు, పెట్టిన పొయ్యి మాదిరిగా వారి చేతికి తాళాలు ఇచ్చి తప్పుకొన్నామని తెలిపారు. అయినా ఈ రెండేండ్లలో వారేం చేశారని ప్రశ్నించారు. ఒక్క పనీ ముందుకు జరగకపోగా ముగ్గురు మంత్రులు కమీషన్ల యావలో పడ్డారని దుయ్యబట్టారు.

# ట్రైబ్యునల్లో తేలాలి.. ప్రాజెక్టులు అప్పగించాలి



తెలంగాణ ముందుకొచ్చి రూ.4.18 కోట్లను విడుదల చేసింది. టెలిమెట్రీల ఏర్పాటుపై తాజాగా కేంద్ర జలశక్తి శాఖను సంప్రదించిన బోర్డు, కేంద్రం సూచనల మేరకు రాష్ట్రాలకు లేఖలు రాసింది. శ్రీశైలం, నాగార్జునసాగర్ వంటి ఉమ్మడి ప్రాజెక్టుల కింద జల వినియోగాన్ని పర్యవేక్షంచడమే బోర్డు ప్రధాన బాధ్యత అని పేర్కొంది. ట్రైబ్యునల్ కేటాయింపులకు లోబడి జలాశయాల నుంచి నీటి విడుదల, వినియోగాన్ని నమోదు చేస్తామని వివరించింది. 2021లో కేంద్రం విడుదల చేసిన గెజిట్ ప్రకారం ప్రాజెక్టులను బోర్డుకు అప్పగించాల్సి ఉన్నప్పటికీ, దీనిపై సుప్రీంకోర్టులో వ్యాజ్యం కొనసాగుతోందని స్పష్టం చేసింది. న్యాయ వివాదాలు, ఏపీ వ్యతిరేకత కారణంగా టెలిమెట్రీ పరికరాల ఏర్పాటు ప్రస్తుతం సాధ్యపడదని తెలిపింది. టెలిమెట్రీల ఏర్పాటుకు తెలంగాణ కేటాయించిన రూ.4.18 కోట్లను బోర్డు నిర్వహణ అవసరాలకు వినియోగిస్తామని కేఆర్ఎంబీ వెల్లడించింది. 2024ఉ25, 2025ఉ26 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి రెండు రాష్ట్రాలు రూ.23.31 కోట్ల చొప్పున చెల్లించాల్సి ఉందని, వెంటనే బడ్జెట్‌ను విడుదల చేయాలని కోరింది. మొదటి దశలో రెండు రాష్ట్రాల్లో 18 చోట్ల టెలిమెట్రీ పరికరాలు ఏర్పాటు కాగా, రెండో దశలో తొమ్మిది చోట్ల ఏర్పాటు చేయాల్సి ఉంది. ఇందులో శ్రీశైలం కుడి ప్రధాన కాలువ (పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ), నాగార్జునసాగర్ కుడి, ఎడమ కాలువలు, పాలేరు జలాశయం ఎగువ ప్రాంతాలు, పోలవరం కాలువ, ప్రకాశం బ్యారేజీ తూర్పు, పశ్చిమ కాలువలు, కడపఉకర్నూల్ కాలువలు ఉన్నాయి. కేఆర్ఎంబీ సర్వసభ్య సమావేశం నిర్వహించేందుకు ఎజెండా జాబితాను పంపాలని రెండు రాష్ట్రాలను బోర్డు తాజాగా గుర్తు చేసింది. గతేడాది డిసెంబరు చివరినాటికి ఎజెండా పంపాలని సూచించినా స్పందన లేకపోవడంతో మరోసారి లేఖలు రాసింది. ఈ నెలాఖరున సమావేశం నిర్వహించే యోచనలో ఉన్నట్లు సమాచారం. టెలిమెట్రీల కోసం తెలంగాణ విడుదల చేసిన నిధులను బోర్డు నిర్వహణకు మళ్లించడంపై తెలంగాణ అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. కృష్ణా పరీవాహకంలో ఏపీ అధికంగా నీటిని వినియోగించడాన్ని ఖచ్చితంగా లెక్కించేందుకే సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో రూ.4.18 కోట్లు కేటాయించారని నీటిపారుదల శాఖ వర్గాలు చెబుతున్నాయి. ఈ అంశంపై ఈఎన్సీ అంజద్ హుస్సేన్ ప్రభుత్వానికి లేఖ రాయగా, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి వివరాలు అందించారు. టెలిమెట్రీల కోసం కేటాయించిన నిధులను వేరే అవసరాలకు వినియోగించడం సమంజసం కాదని, నిర్వహణ, టెలిమెట్రీల ఖర్చులను వేర్వేరుగా పరిగణనలోకి తీసుకోవాలని ప్రభుత్వం స్పష్టం చేసినట్లు తెలిసింది.

# రష్యా, చైనాలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన ట్రంప్

**అమెరికా లేకుంటే నాటోకు ఎవరూ భయపడరన్న ట్రంప్**

**రష్యా, చైనా గౌరవించే, భయపడే ఏకైక దేశం అమెరికానేనని వ్యాఖ్య**

**తాను జోక్యం చేసుకోకపోతే రష్యా ఇప్పటికే ఉక్రెయిన్‌ను పూర్తిగా స్వాధీనం చేసుకునేదన్న ట్రంప్**

**ఎనిమిది యుద్ధాలను ఆపినా నోబెల్ బహుమతి విషయంలో నార్వే మూర?ంగా వ్యవహరించిందని ఆరోపణ**



అమెరికా లేకపోతే నాటోను ఎవరూ ఖాతరు చేయరని, రష్యా, చైనా గౌరవించే, భయపడే ఏకైక దేశం అమెరికా మాత్రమేనని ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. గ్రీన్‌లాండ్‌ను అమెరికా సొంతం చేసుకుంటే నాటో కూటమి చీలిపోయినట్టేనని డెన్మార్క్, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, స్పెయిన్, పోలాండ్ తదితర నాటో దేశాలు హెచ్చరించిన నేపథ్యంలో ట్రంప్ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. తన సొంత సోషల్ మీడియా వేదిక 'ట్రూత్ సోషల్ల ద్వారా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికా సైనిక సామర్థ్యాన్ని తాను పునర్నిర్మించి బలోపేతం చేస్తున్నానని ఆయన పేర్కొన్నారు. నాటో దేశాలన్నీ తమ మిత్రులేనని, తాను జోక్యం చేసుకోకపోతే రష్యా ఇప్పటికే ఉక్రెయిన్‌ను పూర్తిగా స్వాధీనం చేసుకునేదని అన్నారు. తాను ఒంటిచేత్తో ఎనిమిది యుద్ధాలను ఆపానని మళ్లీ చెప్పుకొచ్చారు. అయినప్పటికీ నోబెల్ బహుమతి విషయంలో నార్వే మొండిగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. అమెరికా లేకుంటే నాటోను రష్యా, చైనా ఏమాత్రం ఖాతరు చేయవని ఆయన అన్నారు. అమెరికాకు అవసరమైనప్పుడు నాటో మద్దతుగా ఉంటుందో లేదో తనకు అనుమానంగానే ఉందని వ్యాఖ్యానించారు. నాటో అండగా లేకపోయినా అమెరికా మాత్రం వారికి అండగా ఉంటుందని ట్రంప్ పేర్కొన్నారు.



# కేపీహెచ్‌బీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో భారీ చోరీ

**సర్దార్ పటేల్ నగర్‌లో ఉన్న ఆలయంలో చోరీ**

**అర్ధరాత్రి ఆలయంలోకి ప్రవేశించిన దొంగలు**

**రూ. 50 లక్షల విలువైన వెండి ఆభరణాల చోరీ**

హైదరాబాద్ : హైదరాబాద్ నగరంలో మరోసారి ఆలయ చోరీ ఘటనతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలోని సర్దార్ పటేల్ నగర్‌లో ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో దొంగలు భారీ చోరీకి పాల్పడ్డారు. అర్ధరాత్రి వేళలో దుండగులు గుడి లోపలికి చొరబడి, గర్భగుడి తాళాలను పగులగొట్టి స్వామివారి వెండి ఆభరణాలను ఎత్తుకెళ్లిపోయారు. ఈ నగల విలువ సుమారు 50 లక్షల రూపాయలు ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఈ దారుణ ఘటన ఉదయం గుడి తెరిచిన తర్వాతే బయటపడింది. గుడి సిబ్బంది, స్థానికులు గమనించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న కేపీహెచ్‌బీ పోలీసులు తక్షణమే ఆలయానికి చేరుకుని ఘటనా స్థలాన్ని పరిశీలించారు. దొంగలు ఎలా లోపలికి వచ్చారు, ఏ మార్గంలో పారిపోయారు అనే అంశాలపై క్లూస్ సేకరిస్తున్నారు. సీసీటీవీ ఫుటేజ్‌ను సేకరించి, డాగ్ స్క్వాడ్‌ను కూడా రంగంలోకి దింపారు. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు మొదలుపెట్టారు. దొంగలు ఎవరు, ఎక్కడి నుంచి వచ్చారు అనే విషయాలను త్వరలోనే కనిపెడతామని తెలిపారు. హైదరాబాద్‌లో ఇటీవల కాలంలో ఆలయాల్లో చోరీలు పెరిగిపోతుండటంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆలయాల చుట్టూ మెరుగైన భద్రత, సీసీ కెమెరాలు, రాత్రి వేళలో గస్తీని పెంచాలని కోరుతున్నారు.

# తెలంగాణలో 20మంది ఐపీఎస్‌ల బదిలీ

**4 కమిషనరేట్లలో జోన్ల పునర్వ్యవస్థీకరణ**

**డీసీపీ స్థాయిలో కీలక నియామకాలు**

**ఫ్యూచర్ సిటీపై ప్రత్యేక దృష్టి.. పట్టణ భద్రతకు కొత్త వ్యూహం**

**సీఎస్ ఉత్తర్వులతో అమల్లోకి మార్పులు**

రాష్ట్ర పోలీసు వ్యవస్థలో విస్తృత స్థాయి మార్పులు చోటుచేసుకున్నాయి. తెలంగాణవ్యాప్తంగా మొత్తం 20 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తాజాగా ఏర్పాటైన జోన్లు, పెరుగుతున్న పట్టణ విస్తరణ, శాంతిభద్రతల అవసరాలను దృష్టిలో పెట్టుకుని నాలుగు పోలీస్ కమిషనరేట్లలో డీసీపీ స్థాయిలో కొత్త నియామకాలు చేపట్టింది. ఈ మేరకు ప్రధాన కార్యదర్శి అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్ నగరం సహా పరిసర ప్రాంతాల్లో పోలీసింగ్‌ను మరింత సమర్థంగా నిర్వహించాలనే లక్ష్యంతో ఈ మార్పులు చేసినట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. దక్షిణ రేంజ్‌లో అదనపు కమిషనర్‌గా తఫ్సీర్ ఇక్బాల్‌కు బాధ్యతలు అప్పగించగా, ఉత్తర రేంజ్ జాయింట్ కమిషనర్‌గా శ్వేతను నియమించారు. స్పెషల్ బ్రాంచ్ విభాగంలో జాయింట్ సీపీగా విజయ్‌కుమార్‌కు బాధ్యతలు కేటాయించారు. నగరంలోని కీలక ప్రాంతాల్లో డీసీపీ స్థాయిలో పునర్వ్యవస్థీకరణ జరిగింది. కూకట్‌పల్లి డీసీపీగా రితిరాజ్‌ను నియమించగా, చేవెళ్ల బాధ్యతలను యోగేశ్ గౌతమ్‌కు అప్పగించారు. ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పరిధిలోని మహేశ్వరం జోన్‌కు కె. నారాయణ రెడ్డిని నియమించారు. ఎల్బీనగర్ డీసీపీగా అనురాధ, ఉప్పల్ జోన్‌కు సురేశ్‌కుమార్‌ను కేటాయించారు. సికింద్రాబాద్ జోన్‌లో కె. రక్షిత, కుత్బుల్లాపూర్‌లో ఎన్. కోటిరెడ్డి బాధ్యతలు చేపట్టనున్నారు. చార్మినార్ జోన్ డీసీపీగా కిరణ్ ప్రభాకర్‌ను నియమించగా, శేరిలింగంపల్లికి సీహెచ్ శ్రీనివాస్‌ను కేటాయించారు. మల్కాజిగిరి జోన్‌కు శ్రీధర్, ఖైరతాబాద్ జోన్‌కు శిల్పవల్లి బాధ్యతలు అప్పగించారు. రాజేంద్రనగర్ డీసీపీగా శ్రీనివాస్, గోల్కొండ జోన్‌కు చంద్ర మోహన్, జూబ్లీ హిల్స్ జోన్‌కు రమణారెడ్డిని ప్రభుత్వం నియమించింది. శంషాబాద్ జోన్‌లో రాజేశ్, ఫ్యూచర్ సిటీ కమిషనరేట్‌లోని షాద్‌నగర్ ప్రాంతానికి శిరీష్‌ను డీసీపీగా కేటాయించారు. ఇదే సమయంలో సిద్దిపేట పోలీస్ కమిషనర్‌గా సాధనా రష్మీ పెరుమాళ్‌కు బాధ్యతలు అప్పగించారు. పట్టణ విస్తరణ, జనాభా పెరుగుదల, ట్రాఫిక్ నియంత్రణతో పాటు నేరాల నివారణలో మరింత పటిష్టమైన చర్యలు తీసుకోవాలనే ఉద్దేశంతో ఈ బదిలీలు జరిగాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. కొత్త అధికారుల నియామకంతో పోలీసు వ్యవస్థ మరింత చురుగ్గా పనిచేస్తుందని, శాంతిభద్రతల పరిరక్షణలో స్పష్టమైన మార్పు కనిపిస్తుందని అధికార వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడికి సిట్ నోటీసులు

ఎమ్మెల్సీ నవీన్‌రావు తండ్రి కొండల్‌రావు తదితరులనూ నోటీసులు ఇచ్చింది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ టి.ప్రభాకర్‌రావు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్ 16న సుప్రీంకోర్టులో విచారణకు రానుంది. ఆ రోజు నివేదిక సమర్పించాల్సి ఉండటంతో సిట్ వేగం పెంచింది. ప్రభాకర్‌రావు 2023 ఎన్నికల సమయంలో రేవంత్‌రెడ్డితో పాటు ఆయన కుటుంబీకులు, సంబంధీకులు, అనుచరులపై నిఘా ఉంచారని, దీనికోసం ప్రత్యేకంగా 'ఆర్ఆర్ మాడ్యూల్'పేరుతో ఓ వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. అప్పట్లో ఎస్ఐబీలోని స్పెషల్ ఆపరేషన్ టీమ్‌కు (ఎస్వోటీ) నేతృత్వం వహించిన డీఎస్పీ డి.ప్రణీత్‌రావు దీన్నీ పర్యవేక్షంచారు. ప్రభాకర్‌రావు హయాంలో ఎస్ఐబీ కేంద్రంగా అనేక మంది ఫోన్లు ట్యాప్ అయ్యాయని, వీరిలో సినీ, రాజకీయ ప్రముఖులతో పాటు వ్యాపారవేత్తలు, బిల్డర్లు, రియల్టర్లు కూడా ఉన్నారని సిట్ చెబుతోంది. ఈ క్రమంలోనే వారికి వచ్చే ఫోన్ కాల్స్, ఎస్సెమ్మెస్ తదితరాలను పర్యవేక్షంచడానికి కొందరు ఎస్ఐబీ అధికారులు, సిబ్బందిని ప్రత్యేకంగా నియమించారు. ఇందులో భాగంగానే రేవంత్‌రెడ్డితో పాటు ఆయన సోదరుడు కొండల్‌రెడ్డి సహా మరికొందరు నంబర్లు కలిపి ఏర్పాటు చేసిన మాడ్యూల్‌కు ప్రభాకర్‌రావు 'ఆర్ఆర్ మాడ్యుల్'అనే పేరు పెట్టినట్లు తెలుస్తోంది. ఈ విధంగా ఏర్పాటు చేసిన మాడ్యూళ్లలో ఉన్న వారి ఫోన్లను సర్వకాల సర్వావస్థల్లోనూ పర్యవేక్షస్తూ ఉండటానికి డీఎస్పీ ప్రణీత్‌రావు నేతృత్వంలో 20 మంది సిబ్బందిని నియమించారు. వీరిలో కొందరు అత్యాధునిక ఉపకరణాలతో రేవంత్‌రెడ్డి, కొండల్‌రెడ్డి ఇళ్ల సమీపంలో తాత్కాలిక వార్‌రూమ్స్ ఏర్పాటు చేసుకుని పర్యవేక్షంచినట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలోనే కొండల్‌రెడ్డికి సిట్ నోటీసులు జారీ చేసింది.

# మున్సిపల్ ఎన్నికల వేడి

ప్రక్రియలో కీలకంగా మారింది. 2011 జనాభా లెక్కలను ఆధారంగా చేసుకుని ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు నిర్ణయించనున్నారు. అదే సమయంలో రాష్ట్రంలో కులగణన కోసం ఏర్పాటు చేసిన డెడికేటెడ్ కమిషన్ సిఫారసుల ప్రకారం బీసీ రిజర్వేషన్లను ఖరారు చేయనున్నారు. పట్టణ ప్రాంతాల్లో ఎస్సీ, ఎస్టీ జనాభా తక్కువగా ఉండటంతో వారి వాటాను జనాభా ప్రాతిపదికన లెక్కించి స్థానాలను కేటాయించనున్నారు. గత పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో నమోదైన జనాభా శాతాలనే ఈసారి కూడా ప్రామాణికంగా తీసుకుంటారని అధికారులు చెబుతున్నారు. అప్పట్లో ఎస్సీలకు 13.82 శాతం, ఎస్టీలకు 3.25 శాతం, బీసీలకు 32.52 శాతం రిజర్వేషన్లు ఖరారు చేశారు. మొత్తం రిజర్వేషన్లు 50 శాతం పరిమితిలో ఉండేలా బీసీలకు స్థానాలు కేటాయించనున్నారు. ఏ సామాజిక వర్గానికి రిజర్వ్ చేసినా అందులో సగం స్థానాలు మహిళలకే దక్కనున్నాయి. మొత్తంగా అన్ని మున్సిపల్ స్థానాల్లో 50 శాతం మహిళా రిజర్వేషన్ అమలవుతుంది. ఎన్నికల ఏర్పాట్లపై రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రత్యేక దృష్టి సారించింది. ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 12న తుది ఓటర్ల జాబితాను, 13న పోలింగ్ స్టేషన్ల ముసాయిదా జాబితాను విడుదల చేసి టి-పోల్ యాప్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. పోలింగ్ స్టేషన్ల వివరాలు, ఫొటోతో కూడిన తుది ఓటర్ల జాబితాను 16న వార్డు వారీగా ప్రచురించాలని కమిషన్ స్పష్టం చేసింది. అలాగే బ్యాలెట్ బాక్సుల అవసరం, రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్, జోనల్ అధికారుల నియామకాల వివరాలను సకాలంలో టి-పోల్‌లో నమోదు చేయాలని ఆదేశించింది. పట్టణాల్లో రాజకీయ సమీకరణలు మారుతున్న వేళ మున్సిపల్ ఎన్నికలు రాష్ట్ర రాజకీయాల్లో కీలకంగా మారనున్నాయి.

# రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు ఏప్రిల్ నుంచి

కమీషన్లు రావనే ఆలోచనతోనే మాజీ సీఎం కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టించి కమీషన్లు కొట్టేశారని ఆయన ఆరోపించారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని కృష్ణా-గోదావరి జలాల నీటి హక్కులపై రాజీ పడే ప్రసక్తే లేదని అన్నారు. తెలంగాణ వాటా నీటి హక్కులపై కృష్ణా ట్రైబ్యునల్ ఎదుట సమర్థంగా వాదనలు వినిపించామన్నారు. సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి కృష్ణా, గోదావరి జల్లాలో తెలంగాణకు రావాల్సిన నీటి కేటాయింపులపై చర్చించామని చెప్పారు. బీఆర్ఎస్ నాయకులు, మాజీ మంత్రి హరీశ్ రావు, కేటీఆర్‌లు కాంగ్రెస్ ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారన్నారు. తెలంగాణ సమాజాన్ని పక్కదారి పట్టించేందుకు బీఆర్ఎస్ నాయకులు కుట్రలు చేస్తున్నారన్నారు. అసెంబ్లీలో, బయట మాజీ మంత్రులు అబద్ధాలు చెబుతున్నారని, బీఆర్ఎస్ నాయకులే గత ప్రభుత్వ హయాంలో ఏపీతో అక్రమ ఒప్పందాలు చేసుకున్నారని ఆయన అన్నారు.

# టెట్ మినహాయింపు కోరుతూ ఫిబ్రవరి 5న ఢిల్లీలో మార్చ్ టు పార్లమెంట్

**జనవరి 9న నల్లబ్యాడ్జీలతో రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు**

**రాష్ట్రపతికి విజ్ఞాపన పత్రాల సమర్పణ...**

**ఐక్య ఉద్యమంలో అన్ని ఉపాధ్యాయ సంఘాలు కలిసి రావాలి**

**ఎఐ జాక్టో రౌండ్ టేబుల్ సమావేశం పిలుపు**




సికింద్రాబాద్, జనవరి 07 (వాయిస్ టుడే ప్రతినిధి): సీనియర్ ఉపాధ్యాయులను ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నుండి మినహాయించాలని, ప్రభుత్వ విద్యకు నష్టం కలిగించే జాతీయ విద్యా విధానం (ఎన్ఈపి) ని రద్దు చేయాలని అఖిల భారత ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ కమిటీ (ఎఐ జాక్టో) డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రం, హైదరాబాద్ లో ఎఐ జాక్టో స్టీరింగ్ కమిటీ సభ్యుడు, ఎస్టియు రాష్ట్ర అధ్యక్షుడు జి సదానందం గౌడ్ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొనీ మాట్లాడారు. పాఠశాలల మూసివేత, విలీనాలను ఆపాలని, ఎన్పిఎస్, సిపిఎస్ లను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ప్రాథమిక ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటుహక్కు కల్పించాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ కమిటీ (ఎఐ జాక్టో) ఆధ్వర్యంలో ఫిబ్రవరి 5న ఢిల్లీలో నిర్వహిస్తున్నట్లు పార్లమెంటు మార్చ్ ను విజయవంతం చేయాలని వివిధ ఉపాధ్యాయ సంఘాల నేతలు పిలుపునిచ్చారు. సుప్రీంకోర్టు తీర్పు వచ్చి నాలుగు నెలలు గడిచినా కేంద్ర ప్రభుత్వం గానీ, జాతీయ ఉపాధ్యాయ విద్యా మండలి (ఎన్సీటిఈ) గానీ ఏమాత్రం స్పందించకుండా మౌనంగా ఉండడాన్ని సమావేశం తీవ్రంగా ఖండించింది. 23 ఆగస్టు 2010 కంటే ముందు నియామకమైన ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష మినహాయింపు ఇచ్చినట్లు నోటిఫికేషన్ లో పేర్కొన్న ఎన్సీటిఈ సుప్రీంకోర్టుకు ఆ విషయాన్ని తెలియజేయడం లో విఫలమైందని ఆరోపించారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రెండేళ్లలో టెట్ పాస్ కాకపోతే లక్షలాది ఉపాధ్యాయులు ఉద్యోగాలు కోల్పోవాల్సి వస్తుందని, వేలాది పాఠశాలలు మూతపడి, పేద పిల్లలకు విద్య దూరమయ్యే ప్రమాదం దాపురించిందని ఆవేదన వ్యక్తంచేశారు. విద్యా వ్యవస్థలో సంక్షభానికి కారణమైన సుప్రీంకోర్టు తీర్పుకు కేంద్ర ప్రభుత్వం, ఎన్సీటిఈ లే బాధ్యత వహించాలని అన్నారు. తక్షణమే కేంద్రం సుప్రీం కోర్టులో రివ్యూ లేదా క్యూరేటివ్ పిటిషన్ దాఖలు చేయాలని, లేదా సీనియర్ ఉపాధ్యాయులకు రక్షణ కల్పించే విధంగా విద్యా హక్కు చట్టాన్ని సవరించాలని సమావేశం డిమాండ్ చేసింది. ఈ నెల 9న రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయులంతా నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన తెలపాలని, అన్ని జిల్లాల నుండి రాష్ట్రపతికి, ప్రధాన మంత్రికి మెమోరాన్డంలు పోస్టు చేయాలని, ఫిబ్రవరి 5న ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో ఢిల్లీ వెళ్ళి పార్లమెంట్ మార్చ్ నిరసన ప్రదర్శనలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయ, విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం జాతీయ స్థాయిలో ఐక్యంగా పోరాడాలని అఖిలభారత ఉపాధ్యాయ సంఘాలు స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్టిఎఫ్ఐ), ఆల్ ఇండియా సెకండరీ టీచర్స్ ఫెడరేషన్ (ఎఐఎస్టిఎఫ్), ఆల్ ఇండియా ప్రైమరీ టీచర్స్ ఫెడరేషన్ (ఎఐపిటిఎఫ్), ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ ఎలిమెంటరీ టీచర్స్ ఆర్గనైజేషన్స్ (ఎఐఎఫ్ఇటిఒ) లు నిర్ణయించాయి. ఆమేరకు అఖిల భారత ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ కమిటీ (ఆల్ ఇండియా జాయింట్ యాక్షన్ కమిటీ ఆఫ్ టీచర్స్ ఆర్గనైజేషన్స్) (ఎఐజాక్టో) ఏర్పాటైందని, ఇతర జాతీయ ఉపాధ్యాయ ఫెడరేషన్లు ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ఎడ్యుకేషనల్ అసోసియేషన్స్ (ఐఫియా), ఆల్ ఇండియా సేవ్ ఎడ్యుకేషన్ కమిటీ (ఎఐఎస్ఈసి), ఆల్ ఇండియా ఫోరం ఫర్ రైట్ టు ఎడ్యుకేషన్ (ఎఐఎఫ్ఆర్టిఈ), జాయింట్ ఫోరం ఫర్ మూవ్ మెంట్ ఆన్ ఎడ్యుకేషన్ (జెఎఫ్ఎంఈ), ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (ఎఐఎస్జిఈఎఫ్) ఈ పోరాటానికి మద్దతు ఇస్తున్నాయని ఎఐ జాక్టో స్టీరింగ్ కమిటీ సభ్యుడు, టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ వెంకట్, ఎస్టియు ప్రధాన కార్యదర్శి జుట్టు గజేందర్, పిటిఎ టిజి అధ్యక్షుడు మల్లికార్జున్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె శారద, ఎఐఎఫ్ఇటిఒ జాతీయ కార్యదర్శి పోల్ రెడ్డి, టిఆర్ టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కటకం రమేశ్, టిపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ తిరుపతి, టిఎస్టియు అధ్యక్షుడు మొహమ్మద్ అబ్దుల్లా, డిటిఎఫ్ నాయకులు రామకృష్ణ, సుటా అధ్యక్షుడు ఎంఎ నయీమ్ , ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ ఖాన్, ఎంటియు అధ్యక్షుడు మోయిన్, ప్రధాన కార్యదర్శి ఎం ఎ అలీమ్, టిడబ్ల్యు టియు ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్, టిజిటిఎ ప్రధాన కార్యదర్శి గీతాంజలి, ఎం ఎస్ టి యు అధ్యక్షులు విఠల్, సయ్యద్ అజ్గర్, మీర్ ముంతాజ్ అలీ, పర్వతి సత్యనారాయణ, ఎస్ వై కొండలరావు, కరుణాకర్ రెడ్డి, ఇఫ్తేకారుద్దీన్, రామసుబ్బారావు, నరసింహారెడ్డి, మస్తాన్ రావు, ఎం దేవదాసు, జి వెంకటేశ్వర్లు, సిహెచ్ ప్రభాకర్, సందీప్, వరలక్ష్మ తదితర నాయకులు పాల్గొన్నారు.



## మరోసారి మానవతను చాటుకున్న బీఆర్ఎస్ నేత ఆర్కే భూపాల్

సికింద్రాబాద్, జనవరి 7 (వాయిస్ టుడే ప్రతినిధి): బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఉద్యమకారుడు ఆర్కే భూపాల్ మరోసారి తన మానవతను చాటుకున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఎముల శ్రీనివాసు పరిస్థితి గురించి విషయం తెలుసుకున్న వెంటనే భూపాల్ స్పందించారు. తనను ప్రత్యక్షంగా కలిసి పరామర్శించిన ఆర్కే భూపాల్ మణికేశ్వర్ నగర్ లోని తన ఆఫీసులో ఆర్థిక సహాయంతో పాటు నిత్యావసర సరుకులను అందజేశారు.ఈ సందర్భంగా భూపాల్ మాట్లాడుతూ "సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ ఆదేశాలతోనే ఈ సహాయం చేస్తున్నాననీ తెలిపారు. రాజకీయం వ్యాపారం కాదు. ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడం నిజమైన నాయకుని ధర్మం" అని తెలిపారు.తాను ఎల్లప్పుడూ నిస్వార్థంగా ప్రజలకు సేవ చేయడానికి సిద్ధంగా ఉంటానని, రాబోయే రోజుల్లో సేవా కార్యక్రమాల్లో మరింత చురుకుగా పనిచేస్తానని తెలిపారు. సాయం అందుకున్న ఎముల శ్రీనివాసు భావోద్వేగంతో మాట్లాడుతూ.. "నా ఆరోగ్య సంక్షభ సమయంలో అండగా నిలిచిన నా మిత్రుడు ఆర్కే భూపాల్‌కు జీవితాంతం రుణపడి ఉంటాను" అని ధన్యవాదాలు తెలిపారు.




## నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి

**డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.డి జావీద్...**

సికింద్రాబాద్ జనవరి 07 (వాయిస్ టుడే ప్రతినిధి): నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని డి వై ఎఫ్ ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం డి జావీద్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేసారు. ఈ మేరకు భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) హైదరాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలనీ చిక్కడపల్లి సిటీ సెంట్రల్ లైబ్రరీ వద్ద సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జావీద్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు నిరుద్యోగులందరికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని జాబ్ క్యాలెండర్ ప్రకటించి నోటిఫికేషన్లు వేసి ఉద్యోగాలను భర్తీ చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో యూత్ డిక్లరేషన్ ని ప్రకటించడం జరిగింది. జాబ్ క్యాలెండర్ నామమాత్రంగా ప్రకటించడం జరిగింది .ఇప్పటివరకు ఆ జాబ్ క్యాలెండర్ ప్రకారం ఏ ఒక్క నోటిఫికేషన్ వెయ్యలేదు. సమగ్రమైన వివరాలతో పూర్తి సమాచారంతో జాబ్ క్యాలెండర్ను ప్రకటించి ఉద్యోగాల భర్తీకై నోటిఫికేషన్లను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం వేయాలి.ఉస్మానియా యూనివర్సిటీ లో టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలని అన్నారు. అదేవిధంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే అంతవరకు నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి 4000 రూపాయలు ఇవ్వాలి. అదేవిధంగా స్వయం ఉపాధి రుణాలపై రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం దరఖాస్తులను స్వీకరించి లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయడం లేదు దరఖాస్తులకే పరిమితం కాకుండా అర్హులైన నిరుద్యోగ యువత అందరికి రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా స్వయం ఉపాధి రుణాలు అందించాలి. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలను కల్పిస్తామని హామీ ఇచ్చి నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం లేదు.నిరుద్యోగ యువతకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో జిల్లాఉపాధ్యక్షులు దేవేందర్,రాజు, నాయకులు బాలకోటి, నరేష్, రాము, అభ్యర్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కిషోర్ రెడ్డి

కుత్బుల్లాపూర్ జనవరి 7(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 293,294 డివిజన్ లో ఉన్న లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగనూరి కిషోర్ రెడ్డి. ఈ సందర్భంగా కిషోర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా పెద్ద ఎత్తున సీఎం సహాయ నిధి కింద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోట్ల రూపాయలు అందిస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేద ప్రజలు సంక్షమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు.సీఎం సహాయ నిధి అందుకున్న బాధితులు తమ హర్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏ.ఆర్ సాదు యాదవ్ కావలి గణేష్ ఆకుల ప్రేమ్ కుమార్ రచ్చ నాయక్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల కోసం సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం కృషి: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

కుత్బుల్లాపూర్ జనవరి 7(వాయిస్ టుడే) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు. అనంతరం హెచ్ఎంటీ ఎంప్లాయిస్ కోపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ వారి నూతన సంవత్సర డైరీ మరియు నవ తెలంగాణ దినపత్రిక వారి నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు.



## క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కోలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ జనవరి 7 (వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని నవ తెలంగాణ మరియు విశాలాంధ్ర న్యూస్ పేపర్ రూపొందించిన క్యాలెండర్‌ను నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కోలన్ జీవన్ రెడ్డి , మైసిగారి శ్రీనివాస్ , సిద్దనోల సంజీవరెడ్డి , ఆలేటి శ్రీనివాస్ , సంతోష్ ముదిరాజ్, సురేందర్ రెడ్డి, గురువారెడ్డి, సజ్జు ఖాన్ , నయీమ్ , పద్మారావు, విజయ్, అబ్బు మరియు తదితరులు పాల్గొన్నారు .

## భౌరంపేట్ మల్లన్న స్వామి ఆలయ నూతన కమిటీ ఎన్నిక

**ఆలయ శాశ్వత వతన్ దారులుగా ఎల్లసాని కుటుంబ సభ్యులుగా ఎన్నిక**



కుత్బుల్లాపూర్ జనవరి 7(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జిహెచ్ఎంసి 295 భౌరంపేట్ డివిజన్ లోని శ్రీ మల్లన్న స్వామి – రేణుక ఎల్లమ్మ ఆలయ నూతన కమిటీని గ్రామ పెద్దలు మరియు గ్రామస్థులు కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయానికి ఎన్నో ఏండ్ల నుంచి సేవలు చేస్తూ ఆలయ వతన్ దారులుగా ఉన్న ఎల్లసాని కుటుంబ సభ్యులకు ఉన్న వారి అధికారాలు వారికి ఉంటాయని నూతన ఆలయ కమిటీ తన వంతు సహకారం అందిస్తూ ఆలయ అభివృద్ధికై పాటు పడుతుందని తెలియజేసారు. గ్రామ పెద్దలు, ప్రజలు ప్రతీ ఒక్కరూ ఎటువంటి భేషజాలకు వెళ్లకుండా ఆలయ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

ఆలయ కమిటీ అధ్యక్షుడిగా పల్పునూరి పద్మారెడ్డి ఉపాధ్యక్షులుగా చింత మల్లేష్ నాచారం సురేష్ యాదవ్ జనరల్ సెక్రటరీ గా నాచారం మణికంఠ యాదవ్ ట్రెజరర్ గా చింత వెంకటేష్ కార్యదర్శులుగా ఎర్రోల జంగారెడ్డి కొమ్ము ప్రశాంత్ ఎన్నుకున్నారు.

ఆలయ అభివృద్ధి సలహాదారులుగా ఎస్ వి సురేందర్ రెడ్డి ఎన్ రామచంద్రారెడ్డి ఆకుల యాదయ్య ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులుగా.. మిద్దెల బాల్ రెడ్డి పోలీస్ గోవింద్ రెడ్డి నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి నాచారం మురళీ యాదవ్ పల్పునూరి విష్ణువర్ధన్ రెడ్డి పిసరి కృష్ణా రెడ్డి మన్నె బాలరాజు దుగురి నవీన్ పర్శ కుమార్ యాదవ్ నాచారం శ్రీకాంత్ యాదవ్ దీ. చంద్ర శేఖర్ రెడ్డి మిద్దెల మల్లారెడ్డి దమ్మగారి ప్రభాకర్ రెడ్డి గ్రామస్తులంతా కలిసి ఎన్నుకున్నారు. ఆలయ శాశ్వత వతన్ దారులుగా.. ఎల్లసాని వెంకటేష్ యాదవ్ ఎల్లసాని నాగరాజు యాదవ్ ఎల్లసాని కృష్ణ యాదవ్ ఎల్లసాని అర్జున్ యాదవ్ ఎల్లసాని చిరంజీవి యాదవ్ ఎల్లసాని మధుసూదన్ యాదవ్ ఎల్లసాని దీక్షత్ యాదవ్ ఉంటారని పేర్కొన్నారు.




## ఏ ఎం ఎస్ హై స్కూల్ ప్రీ-ప్రైమరీ డే సెలబ్రేషన్స్‌లో ముఖ్య అతిథిగా పాలుగోన కోలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ జనవరి 7(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం 278 డివిజన్ పరిధిలోని ఏ ఎం ఎస్ హై స్కూల్ లో నిర్వహించిన ప్రీ-ప్రైమరీ డే సెలబ్రేషన్స్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ సయ్యద్ రషీద్ ఆహ్వానం మేరకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. చిన్నారుల ప్రతిభను ప్రశంసిస్తూ, భవిష్యత్‌లో వారు ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షంచారు. ఈ కార్యక్రమంలో ముఖ్య సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, మొహమద్ లాయక్, మహేష్, అజయ్, శ్రీనివాసరావు, రవిచారి, సతీష్ బాబు, కామేశ్వరరావు, శైలేష్, రెహానా బేగం తదితరులు పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. పిల్లల సాంస్కృతిక ప్రదర్శనలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.



## లాలా పేట్ గణేష్ నగర్ ఘనంగా అయ్యప్ప పడిపూజ

నాచారం (వాయిస్ టుడే):లాలా పేట్ గణేష్ నగర్ లోని సాయి కిరణ్ కన్నె స్వామి నివాసంలో అయ్యప్ప పడిపూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు. రమేష్ గుప్త గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప పడిపూజలో గురు స్వామి బృందం తో పాటు అయ్యప్పలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గణపతి పూజ, సుబ్రహ్మణ్య స్వామి పూజ, అయ్యప్ప పడి పూజ, అయ్యప్పకు అభిషేకం ఘనంగా నిర్వహించారు. స్వాములు అయ్యప్ప భజన పాటలు పాడుతూ కన్నె స్వామి పాటకు నాట్యమాడుతూ స్వామి పూజలో లీనమయ్యారు. కుటుంబ సభ్యులు శివకుమార్ అరుణకుమారి సంఘవి, అయ్యప్ప గురు స్వాములు ఎల్.ఎల్.బి శ్రీనివాస్, బాబా అశోక్, స్వరాజ్ మామ శ్రీను, మల్లికార్జున్, చరణ్, చింటూ పోత రాజ్, పోత రాజ్ శివ మణి, నాగరాజు, మదన్ చారి తోపాటు అయ్యప్ప స్వాములు బంధుమిత్రులు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థప్రసాదాలు తీసుకున్నారు.

# శ్రీ లక్ష్మ నరసింహ స్వామి వారి ఆలయంలో తిరుప్పావై 23 పాశురం

**వాయిస్ టుడే/యాదగిరిగుట్ట**

సృష్టి కార్యం నుండి తరువాత వరకు స్వామి దశ (ఆండాళ్ తిరువడిగళే శరణం) ఆండాళ్ ఒక సింహం తన గుహలోంచి బయలుదేరి ఎట్లా వస్తుంది అనే అద్భుత వర్ణన ఈ నాటి పాటలో చేస్తుంది, అందుకే ప్రకృతి గురించి అధ్యయనం చేయాలన్నా తిరుప్పావై చదవాలి, సాహిత్యం తెలియాలంటే తిరుప్పావై లోకి రావాలి, ఉపమానోపమేయాల గురించి తెలియాలంటే తిరుప్పావై చదవాలి, ఇక ఇదీ అదీ అని నియమం లేదు అన్నట్లుగా సవాలు విసురుతుంది తిరుప్పావై. అన్నింటికి ఇది మూలం ఇక్కడి నుండే బయటకు వచ్చినవి మాత్రం మనకు సాక్షత్కరిస్తుంది అని చెప్పవచ్చు.

ఈ రోజు అమ్మ స్వామి సన్నిధానానికి చేరి స్వామిని మేల్కొల్పే పాశురం. భగవంతుణ్ణి చేరే వరకే శాస్త్రం, ఇక చేరిన తర్వాత ఇక శాస్త్రానికి ప్రాదాన్యం లేదు.

లోకంలో మనకు తెలుసు ఎలగైతే వివాహం జరిగే వరకే శాస్త్రం ఇకపై శాస్త్రాలు వర్తించవు ఇరువురి ప్రేమ విషయంలో అట్లానే భగవంతుణ్ణి చేరే వరకు ఎన్నో నియమాలు ఉంటాయి, ఎన్నో రకాల పరిక్షలు ఉంటాయి. ఇక భగవంతుణ్ణి సన్నిధానానికి చేరాక ఇక భగవంతుడు భక్తుల పట్ల సర్వాత్మనా చెందే ఉంటూ తను వాళ్ళు ఆదేశించినట్లు ప్రవర్తిస్తూ ఉంటాడు. ఈ విషయాన్ని మనం రామాయణంలో గమనించవచ్చు. రాముడు విభీషణుణ్ణి అనుగ్రహించాల్సి వచ్చింది. మొదట తన అభిప్రాయం చెప్పడం లక్ష్మణ, సుగ్రీవాదులను ఒప్పించటం, తరువాత సుగ్రీవుణ్ణి పంపి విభీషణుణ్ణి రప్పించటం ఒక పెద్ద ప్రక్రియ సాగింది. (లొచనాభ్యాం పిభన్నివ) అంటూ ఒక కంటి చూపుతో తను విభీషనునికి రక్షణ ఇవ్వటంలో జరిగిన కాల విలంబనని తెలుపుతూ దగ్గరకు తీసుకున్నాడు.

అలాగే మనవాళ్ళంతా స్వామి సన్నిధానానికి చేరగానే స్వామి తన స్వతంత్రాన్ని పక్కకు పెట్టాడు. శరణు అంటూ వచ్చిన విభీషనుడికి రాముడే దాసుడై విభీషనుడు చెప్పినట్లూ చేసాడు. విభీషనుడు రాముడిని చేరటానికి శరణాగతే మార్గం అయ్యినందున, అదే మార్గం రాముడికీ చెప్పాడు. సముద్రుడికి శరణాగతి చేయ్యటం ఆ సముద్రుడు అర్హుడా కాడా కూడా చూడలేదు రాముడు. ఇదీ స్వామి తత్వం భక్తుల



విషయంలో. తన స్వతంత్రాన్ని పక్కన పెట్టేస్తాడు.

అందుకే మన వాళ్ళు నిన్న స్వామిని ఎట్లా కళ్ళు తెరియాలో ఆదేశించారు. ఈ రోజు పాటలో గోదాదేవి స్వామిని లేచి, క్రమంగా నడచి వచ్చి సింహాసనం పై కూర్చొని తమ మొరలని ఆలకించమని ప్రార్థిస్తుంది. కోప్పుడైయ శీరియ శింగాశనత్తిరుందునీకు తగిన అద్భుతమైన సింహాసనం ఉంది. దానిపై కూర్చుని ఉంటే మేం అడిగినవి తప్పక ప్రసాదిస్తావు, దానిపై నీవు కూర్చొంటే యాం వంద కారియం ఆరాయ్-అందరుళ్మెం ఒక కార్యార్తులమై వచ్చాం, మేం ఎం చేయదల్చుకున్నామో తెలుసుకొని మేం ఎట్లా చెయ్యలో మాకు తెలుపు.

ఈ ప్రక్రియలో భాగంగా గోదాదేవి స్వామిని ఎట్లా లేచిరమ్మని చెబుతుంది అనేది ఒక అద్భుతమైన వర్ణన. గోదాదేవి యొక్క తిరుప్పావై కొన్నింటిని తనతో పాటు సమానంగా తీసుకొని వస్తుంది. అందులో ఒకటి పై పై కి కనిపించే కృష్ణ-గోపికల కథ. రెండవది తిరుప్పావై సారాంశమే వేదం కనుక తత్వాన్ని సాక్షత్కరించుకోవడానికి జరిగే ప్రక్రియ ఏమిటి అనేది చెబుతుంది. ఇక మూడవది మనం భగవంతుణ్ణి చూసే స్థానానికి వెళ్ళేప్పుడు మనల్ని మనం ఎట్లా సిద్దం చేసుకొని వెళ్ళవలె అనేది తెలుపుతుంది.

భగవంతుణ్ణి ఈ ప్రకృతి మండలాల్లో చూడగలిగే స్థానం విగ్రహా రూపకంలోనే కదా, అది మన ఇంట్లో ఆరాధన చేసుకొనే విగ్రహం ఐనా కావచ్చు లేక ఆలయాల్లో ఉన్న అర్చా మూర్తి ఐనా కావచ్చు. అప్పుడప్పుడు మన ఆలయాల్లో భగవంతుడు బయటికి వస్తూ ఉండే ఆ పద్దతి ఏంటి, ఇక నాలుగవది శ్రీకృష్ణుడు తన భవనంలోంచి ఎట్లా రావాలి ఇవన్నీ తెలుపుతు వస్తుంది ఆండాల్ తల్లి.

ఇక స్వామి ఎలా రావాలో చెబుతూ వానా కాలంలో కొండ గుహల్లో నిదురించే సింహం తనంతట తాను మేలుకాంచి బయటికి వచ్చే ప్రక్రియ ఎట్లా ఉంటుంది అనేది వర్ణిస్తుంది. మారి వానాకాలం అనగానే విడిగా ఉన్నవారికి దుఃఖాన్ని ఇస్తుంది, కలిసిన వారికి ఆనందాన్ని ఇస్తుంది, వైరాలని మరిపిస్తుంది. యుద్దాలు చేసేవారు కూడా వానా కాలంలో ఆపస్తారు కదా. సుగ్రీవుడు రాజ్య సుఖాలతో హాయిగా ఉంటే, రాముడు మాల్యాద్రి పర్వతం పై ఉండి తనకు జరిగిన సీతా విరహాన్నీ లక్ష్మణ స్వామికి విన్నపించుకోవాల్సి వచ్చింది. ప్రస్తుతం మనం కూడా ఒక వానాకాలంలోనే ఉన్నాం మరొక వానా కాలం కోసం ప్రతిక్షస్తున్నాం.

ఏ వానా కాలంలో ఉన్నాం అంటే రక రకాల దుఃఖాలను సంతతమూ వర్షించే ఈ భూమి పై ఉన్నాం కదా బహుదా సంతత దుఖ:వర్శిని బవ దుర్దినే అద:స్కలితంలి అంటారు మన యామునాచార్యులవారు. ఈ సంసారం అనే అరణ్యంలో దారి తప్పి సంచరిస్తున్నాం.

అవివేక ఘన అంద ద్విగ్ముఖేఅవివేకం అనే కారు మబ్బులు జ్ఞానమనే సూర్యున్ని కప్పుకొని దారి తప్పి పోయాం. వివేకం అంటే విడదీసి బ్రతకటం, దేన్ని విడదీసి అంటే ఆత్మను మరియూ శరీరాన్ని వేరుగా చూసి బ్రతకడం, ఇలా బ్రతకక పోవడమే అవివేకం, దీనివల్ల నిరంతరం దుఃఖం వర్షిస్తుంది, సూర్యుడు కనిపించడం లేదు. మనలోని అజ్ఞానం మనల్ని ఎప్పటికి వదిలి ఉండని అచ్యుత భానున్ని కనిపించకుండా చేస్తుంది. మరి ఆ మబ్బుల్ని మన అంతట మనం తొలగించుకోగలమా, లేదు కదా, మరి ఆ సూర్యుడే తనంతట తాను మనకు కనిపించే ప్రయత్నం చేయాలే తప్ప మనం ఆయనను చూడలేం. అందుకే మాం అవలోకయా అచ్యుత అని ప్రార్థిస్తారు.



కృష్ణా జిల్లా ఎస్పీ శ్రీ వి. విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ ఆదేశాలతో, ఘంటసాల ఎస్ఐ కు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు, పాపవినాశనం గ్రామం శివారు ప్రాంతంలో రహస్యంగా పేకాట ఆడుతున్న 5 గురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ. 8,750/- నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. - కృష్ణా జిల్లా-గన్నవరం

## బుద్ధ వనం సందర్శించిన జెన్కో డైరెక్టర్



నాగార్జునసాగర్, జనవరి, 7: వాయిస్ టుడే ప్రతినిధి: అంతర్జాతీయ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్ లోని బుద్ధవనాన్ని బుధవారం నాడు తెలంగాణ జెన్కో హెచ్ ఆర్ డైరెక్టర్ ఎస్ యు కుమార్ రాజు జెన్కో ఉన్నతాధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా బుద్ధ వనం లోని పలు విభాగాలను సందర్శించారు. వీరికి బుద్ధ వనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన, ఎస్టేట్ మేనేజర్ రవిచంద్రలు బుద్ధవనం బ్రోచర్లతో, బుద్ధవనం కండువాలతో సత్కరించారు. అనంతరం వీరు మహాస్తుపం సమావేశ మందిరంలో బుద్ధ వనం విశేషాలు తెలియజేసే లఘు చిత్రాన్ని వీక్షంచారు. వీరితోపాటు జన్కో చీఫ్ ఇంజనీర్ మంగేష్ కుమార్, జెన్కో అధికారులు రఘురాం, వెంకట సత్య శివకుమార్ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్‌పై ప్రజల్లో విశ్వాసం కోల్పోయింది

### ఎన్నికలు ఇప్పుడు వచ్చిన 100 సీట్లలో బీఆర్ఎస్ ఘన విజయం ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



ఖమ్మం, (వాయిస్ టుడే): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయిందని, అసెంబ్లీ ఎన్నికలు ఇప్పుడే నిర్వహించినా బీఆర్ఎస్ 100 సీట్లలో ఘన విజయం సాధించడం తథ్యమని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు (కేటీఆర్) ముఖ్య అతిథిగా హాజరైన ఖమ్మం తెలంగాణ భవన్ సభలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బుధవారం నిర్వహించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా గ్రామ పంచాయతీల్లో గెలిచిన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డ్ సభ్యుల సన్మాన సభలో ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూబీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, 56 హామీలతో పాటు ప్రజలకు అలవికాని 432 వాగ్దానాలు చేసి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత హామీల అమలులో పూర్తిగా విఫలమైందని విమర్శించారు.

జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రులు ప్రజల సంక్షమం, అభివృద్ధిని విస్మరించి కేవలం శంకుస్థాపనలకే పరిమితమయ్యారని ఆరోపించారు. రాష్ట్రాన్ని సాధించిన బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు హయాంలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని గుర్తు చేశారు. సీతారామ, భక్త రామదాసు నీటి పారుదల ప్రాజెక్టులతో ఖమ్మం జిల్లా సస్యశ్యామలంగా మారిందన్నారు. మున్నేరు ద్వారా గార్ల, బయ్యారం మండలాలకు సాగునీరు



అందించే కార్యాచరణను ప్రస్తుత ప్రభుత్వం చేపట్టకపోతే, బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తామని స్పష్టం చేశారు. బీసీ బిడ్డనైన తనను కేసీఆర్ పెద్దల సభ రాజ్యసభకు పంపి రెండోసారి కూడా అవకాశం కల్పించారని కృతజ్ఞతలు తెలిపారు.

జిల్లా అభివృద్ధిని పట్టించుకోని కొందరు చిల్లర రాజకీయాలకు పాల్పడి కార్పోరేటర్లను ప్రలోభాలకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. పంచాయతీ ఎన్నికల్లో జిల్లాలో 40 శాతానికి పైగా స్థానాల్లో బీఆర్ఎస్ గెలిచి సత్తా చాటిందని, ఇక ముందు జరిగే ప్రతి ఎన్నికలో ఘన విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ భూస్థాపితం కావడం ఖాయమని అన్నారు. కేటీఆర్ ఖమ్మం పర్యటనకు ప్రజలు స్వచ్ఛందంగా పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఘన స్వాగతం పలికారని, సమావేశం ప్రభంజనంలా సాగిందని తెలిపారు. బీఆర్ఎస్ పట్ల ప్రజల ఆదరణ రోజురోజుకూ పెరుగుతున్నదానికి ఇదే ప్రబల నిదర్శనమని పేర్కొన్నారు. కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం అనివార్యమని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర స్పష్టం చేశారు.



## బీసీ సబ్ ప్లాన్ చట్టబద్ధంగా అమలు చేయాలి

### సిరిసిల్ల జిల్లాలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ డిమాండ్

రాజన్న సిరిసిల్ల, జనవరి 6, 2026 : ఎస్సీఉఎస్టీ సబ్ ప్లాన్ తరహాలోనే వెనుకబడిన తరగతుల (బీసీ) సమగ్ర అభివృద్ధి కోసం చట్టబద్ధమైన బీసీ సబ్ ప్లాన్‌ను తక్షణమే అమలు చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ (ంత్రా) డిమాండ్ చేసింది. తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు తీన్మార్ మల్లన్న గారి పిలుపు మేరకు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ మాదం రజిని కుమార్ గారి ఆదేశాలతో, ఈ రోజు రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గారి పేరుతో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీ వర్గాల సామాజిక, ఆర్థిక స్థితిగతులు మెరుగుపడాలంటే ప్రత్యేక బడ్జెట్ కేటాయింపులతో పాటు చట్టపరమైన రక్షణ తప్పనిసరి అని పేర్కొన్నారు. ఎస్సీఉఎస్టీ సబ్ ప్లాన్ ఉన్నట్లే బీసీలకు కూడా సబ్ ప్లాన్ అమలు చేయడం ద్వారా మాత్రమే ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు నిజమైన లబ్ధిదారులకు చేరుతాయని తెలిపారు.బీసీ వర్గాల హక్కుల సాధన కోసం తెలంగాణ రాజ్యాధికార పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని, బీసీ సబ్ ప్లాన్ అమలయ్యే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని పార్టీ నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర మల్లేశం గౌడ్, సిరిసిల్ల టౌన్ మహిళా అధ్యక్షురాలు కలికోట రేణుక, నార్మెట స్వాతి, జిల్లా యూత్ ప్రెసిడెంట్ బొబ్బలా మల్లేశం, సిరిసిల్ల టౌన్ ప్రెసిడెంట్ గుండేటి శేఖర్, సిరిసిల్ల నియోజకవర్గం కన్వీనర్ గుండవేణి దేవరాజు ముదిరాజ్, వేములవాడ కన్వీనర్ దూడం సత్యం, జిల్లా వివిధ మండల అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యాబుద్ధులు చెప్పాల్సిన ఉపాధ్యాయుడే కీచకుడుగా మారిన వైనం?

### కన్నబిడ్డల్లా కాపాల్సిన ఉపాధ్యాయుడే కీచకుడు అయ్యాడని విద్యార్థినిల ఆరోపణ?...



హుస్నాబాద్, వాయిస్ టుడే ప్రతినిధి జనవరి 8 : సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్ మండలం మహమ్మదాపూర్ గ్రామంలో ఈరోజు ఓ కీచక ఉపాధ్యాయునికి దేహశు ద్ధి చేసినట్టుగా సమాచారం వివరాల్లోకి వెళితే అభం శుభం తెలియని పసి బాలికలపై విద్యాబుద్ధులు నేర్పే ఉపాధ్యాయుడు కిచక బుద్ధి చూపించాడని విద్యార్థినుల ఆరోపణ? విద్యార్థినులు ఏబీవీపీ నాయకులకు సమాచారం అందించడంతో ఏబీవీ నాయకులు పాఠశాలకు చేరుకొనిపాఠశాలలో ఉపాధ్యాయుడినినిలదీసి దేహశుద్ధి చేసిన సంఘటన సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం మహమ్మదాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో జరిగింది. ఈ సందర్భంగా వివరాల్లోకెళ్తే మహమ్మదాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేణుగోపాల్ అనే ఉపాధ్యాయుడు తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు 9వ తరగతి పదవ తరగతి విద్యార్థులపై లైంగికముగా వేధిస్తున్నాడని విద్యార్థులు ఆరోపించారు. అందులో కొంతమంది విద్యార్థినులు కీచక ఉపాధ్యాయుని చేష్టలతో విసిగిపోయి ఏబీవీపీ నాయకులను సంప్రదించినట్టుగా సమాచారందీంతో బుధవారం రోజున ఏబీవీపీ నాయకులు అక్కడికి చేరుకొని పాఠశాలలో వేణుగోపాల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల సమక్షంలో నిలదీయడంతో దురుసుగా సమాధానం చెప్పడంతోదేహశు ద్ధి చేశారు. అనంతరం హుస్నాబాద్ పోలీసులకు అప్పగించారు. వెంటనే పోలీసులు రంగంలోకి దిగి విచారణ చేపట్టివేణుగోపాలని అరెస్టు చేసి స్టేషన్ కి తీసుకెళ్లారు. వేణుగోపాల్ అనే ఉపాధ్యాయుడు లైంగిక ఆరోపణలపై గతంలో కేశవపూర్ మీర్జాపూర్ పాఠశాలల్లో కూడా విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తించాడని ఆరోపణలు బలంగాఉన్నాయి? గతంలో కూడా గ్రామస్తులు దేహశుద్ధి చేసిన సంఘటనలు ఉన్నాయని అనేక ఆరోపణలు వినిపిస్తున్నట్టుగా సమాచారం . ఈ సంఘటనపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేందర్ రెడ్డిని వివరణ కోరగా ఏబీవీపీ నాయకులు బుధవారం రోజున పాఠశాల విద్యార్థుల సమక్షంలో వేణుగోపాల్ టీచర్ పై లైంగిక ఆరోపణలపై దాడి చేశారని విద్యార్థినిల పట్ల లైంగికంగా వేదించినట్లు ఆరోపణచేశారని అన్నారు గతంలో ఏరోజు కూడా విద్యార్థినులు ఇంతవరకు ఇట్టి విషయముపై తమ దృష్టికి తీసుకురాలేదన్నారు. విద్యార్థినుల ఆరోపణలపై మండల విద్యాధికారి జిల్లా విద్యాధికారికి సమాచారం అందించినట్లు తెలిపారు. దీనిపై జిల్లా విద్యాశాఖ అధికారిని వివరణలుగా తమ దృష్టికి వచ్చిందని విచారణ చేపట్టి నిజ నిర్ధారణ జరిగితేచట్టపరమైన చర్యలు శాఖపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు

## నాగార్జునసాగర్‌లో నో హెల్మెట్ - నో పెట్రోల్ షురూ

**ప్రమాదాల నివారణకు జిల్లా ఎస్పీ ప్రత్యేక చర్యలు**

**పెట్రోల్ బంకుల వద్దే వాహనదారులకు చైతన్యం**

**నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు: సాగర్ పట్టణ ఎస్ఐ ముత్తయ్య**

నాగార్జునసాగర్, జనవరి 7 వాయిస్ టుడే ప్రతినిధి: రహదారి భద్రత కేవలం నినాదానికే పరిమితం కాకుండా,ప్రతి వాహనదారుడి బాధ్యతగా మార్చేందుకు పోలీస్ శాఖ ప్రత్యేక నిబంధనలను ఏర్పాటు చేసింది, బుధవారం నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా చేపట్టిన నో హెల్మెట్ నో పెట్రోల్ కార్యక్రమాన్ని నాగార్జునసాగర్ పట్టణ ఎస్ఐ ముత్తయ్య ప్రారంభించారు,బుధవారం రోడ్డు ప్రమాదాల్లో ప్రాణనష్టాన్ని నివారించేందుకు పోలీస్ శాఖ చేపట్టిన ఈ వినూత్న కార్యక్రమానికి స్థానిక పెట్రోల్ బంకులు వేదికయ్యాయి,నాగార్జునసాగర్‌లోని హెచ్.పి మరియు ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకుల్లో పట్టణ ఎస్ఐ ముత్తయ్య ఈ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన స్వయంగా వాహనదారులకు హెల్మెట్ ప్రాముఖ్యతను వివరించారు,హెల్మెట్ ధరించని వాహనదారులకు పెట్రోల్ పోయవద్దని బంక్ నిర్వాహకులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు,ప్రతి పెట్రోల్ బంకు వద్ద హెల్మెట్ లేనిదే పెట్రోల్ లేదు అని తెలిపే అవగాహన బోర్డులను ఏర్పాటు చేశారు,హెల్మెట్ లేకుండా వచ్చిన యువత,వాహనదారులు క్షమంగా ఇంటికి వెళ్లాలంటే హెల్మెట్ తప్పనిసరని హెచ్చరించారు,ఈ సందర్భంగా పట్టణ ఎస్ఐ ముత్తయ్య మాట్లాడుతూ జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు ప్రజల ప్రాణరక్షణ కోసమే ఈ నిబంధనను ఏర్పాటు చేస్తున్నామన్నారు,రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్న వారిలో 80 శాతం మంది తలకు గాయాలు కావడం వల్లే ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హెల్మెట్ అనేది పోలీసుల కోసం ధరించేది కాదు,మీ కుటుంబం కోసం ధరించాలి,ఒక చిన్న నిర్లక్ష్యం ఒక కుటుంబాన్ని రోడ్డున పడేస్తుంది.అందుకే జిల్లా ఎస్పీ ఈ నిర్ణయం తీసుకున్నారు.ప్రజలు పోలీసులకు సహకరించి,హెల్మెట్ ధరించాలని ఆయన పేర్కొన్నారు,అలాగే పెట్రోల్ బంకుల వద్ద సీసీ కెమెరాల ద్వారా మరియు పోలీస్ సిబ్బంది ద్వారా నిరంతరం ప్రత్యేక నిఘా ఉంటుంది,పోలీసుల నిబంధనలు పాటించని పెట్రోల్ బంకులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు కేవలం ఆంక్షలే కాకుండా,వాహనదారులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు,ప్రారంభంలో వాహనదారుల నుండి కొంత అసహనం వ్యక్తమైనప్పటికీ పోలీసులు వారికి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
గురువారం 8 జనవరి 2026

## శ్రీరాంనగర్ కాలనీలో యుజిడి పనులు ప్రారంభించిన సుడా చైర్మన్

### డ్రైనేజీ వ్యవస్థ లేకపోతే దోమలు, దుర్గంధంతో ప్రజలు ఇబ్బందులు పడతారు

### సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



కరీంనగర్,జనవరి07(వాయిస్ టుడే): శాతవాహన యూనివర్సిటీ ఎదురు గల శ్రీరాంనగర్ కాలనీలో 15 లక్షలతో నిర్మించబోయే యుజిడి నిర్మాణానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కొన్ని ప్రాంతాలలో అసలే డ్రైనేజీ వ్యవస్థ లేక దోమలు మరియు దుర్గంధంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అటువంటి కాలనీలకు ప్రాధాన్యతనిచ్చి డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరచడానికి నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించడం జరుగుతుందని అన్నారు.డ్రైనేజీ నిర్మాణం అనంతరం రోడ్లు నిర్మాణం చేపడుతామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బోనాల శ్రీనివాస్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి,వరాల నర్సింగం,అస్తపురం రమేష్,ఆస్తపురం తిరుమల, మల్లిఖార్జున్,ఊరడి లత,మాధవ రావు,నవీన్ రావు,రవీందర్ రెడ్డి, మోహన్ రెడ్డి,మల్లేశం పాల్గొన్నారు.

## రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా కవ్వంపల్లి సత్యనారాయణ

### జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో సంబరాలు



కరీంనగర్,జనవరి 07(వాయిస్ టుడే): తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ,ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులుగా కవ్వంపల్లి సత్యనారాయణ నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ,జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొర్వి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో నగరంలోని తెలంగాణ చౌకు లో బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ టిపిసిసి, ఎస్సీ సెల్ విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా నియమించబడడం సంతోషదాయకమనీ,కవ్వంపల్లి సత్యనారాయణ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా ఆరు సంవత్సరాలుగా పార్టీ పగ్గాలు చేపట్టి పార్టీ పటిష్టత కోసం ఎంతగానో కృషి చేసినారని, గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో చేసిన ప్రజా వ్యతిరేక కార్యకలాపాలను ఎండగట్టి,ప్రజలకు చేరువైనారని,నేడు మానకొండూరు శాసనసభ్యులుగా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ,కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా ప్రజా పాలన ఫలాలను ప్రజలకు చేరవేస్తున్నారని,రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులుగా నియామకమైన సత్యనారాయణ శుభాకాంక్షలు తెలుపుకుంటున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలోఎండి తాజ్,బానోతు శ్రావన్ నాయక్,అహమ్మద్ అలీ,వెన్నం రజిత రెడ్డి,మూల రవీందర్ రెడ్డి,కుర్ర పోచయ్య, నిహాల్,కర్ర రాజశేఖర్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి,అబ్దుల్ రహమాన్,పంజాల కృపా సాగర్, సలీముద్దీన్, కుంభాల రాజకుమార్, దన్ను సింగ్, కొమ్రుద్దీన్,అమీర్,స్వప్న గోపు మల్లారెడ్డి, యనమల మంజుల, దీకొండ శేఖర్,జీడి రమేష్,తోట ఆంజనేయులు,బత్తుల రాజ్ కుమార్, ఇమామ్,అబ్దుల్ బారి,పర్వత మల్లేశం,శ్రీరాముల రమేష్, హైమద్, మమత,గాలి అనిల్ కుమార్, దుబాసి కుమార్,తంగేళ్ల కిరణ్ కుమార్, బషీరుద్దీన్,సుదర్శన్,లక్ష్మణ్,కనకం విద్యాసాగర్,హస్తపురం తిరుపతి, బోయిని కృష్ణబాబు,తప్పట్ల అంజయ్య,మీసాల సాయిలు పాల్గొన్నారు.

## కేటీఆర్.. సిరిసిల్ల మానేరు ఒడ్డుకు నిన్నే ఉరితీయాలి

### రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీని విమర్శించే స్థాయి నీకు లేదు

### కేటీఆర్ పై సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు



కరీంనగర్,జనవరి 07(వాయిస్ టుడే): రాహుల్ గాంధీని,సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి గట్టి కౌంటర్ ఇచ్చారు. ఉరితీయాల్సింది రాహుల్ గాంధీని కాదని,మానేరు ఇసుకను పందికొక్కులా తిని వేలకోట్లు సంపాదించిన కేటీఆర్ నే మానేరు నది ఒడ్డుకు ఉరితీయాలని నరేందర్ రెడ్డి అన్నారు.నేరెళ్ల దళిత బిడ్డలను కేటీఆర్ ఇసుక లారీలతో గుద్దించారని, తెలంగాణ సంపదను చెరపట్టారని అందుకే కేటీఆర్ నే ఉరితీయాలని ఆయన అన్నారు.రాహుల్ గాంధీని, రేవంత్ రెడ్డిని,విమర్శించే స్థాయి కేటీఆర్ కు ఉందా అని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన జరుగుతుంటే చూసి ఓర్వలేక కేటీఆర్ అడ్డగోలుగా మాట్లాడుతున్నారని నరేందర్ రెడ్డి మండిపడ్డారు కేటీఆర్, సిఆర్ కుటుంబ బండారాన్ని,వేలకోట్ల అవినీతి సామ్రాజ్యాన్ని ఆ ఇంటి ఆడబిడ్డ కల్వకుంట్ల కవితనే బయట పెడుతోందని నరేందర్ రెడ్డి అన్నారు.కల్వకుంట్ల కవిత ఆరోపణలకు సమాధానం చెప్పకుండా కేటీఆర్ మతితప్పి మాట్లాడుతున్నారని అన్నారు.పదేళ్ల పాలనలో ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ లు ఇల్లు ఇవ్వలేదని,హామీ ఇచ్చిన సంక్షమ పథకాలు అమలు చేయలేదని,అలాంటి కేటీఆర్ తమను విమర్శిస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.నోరు దగ్గర పెట్టుకోకపోతే కేటీఆర్ కు గుణపాఠం చెప్తామని, ఎక్కడ దొరికితే అక్కడ ఉరికిచ్చి కొడతామని,కాంగ్రెస్ కార్యకర్తల దెబ్బల రుచి చూడాల్సి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.అసెంబ్లీకి వచ్చి ప్రభుత్వానికి సూచనలు సలహాలు ఇవ్వాలని ప్రజలు కేసీఆర్ ను గెలిపిస్తే, జీతం తీసుకుని ఫామ్ హౌస్ లో పడుకుంటున్నారని,అందుకేనా జనం గెలిపించింది అని ఏద్దేవా చేశారు. అసలు కేకే మహేందర్ రెడ్డి సీటును సిరిసిల్లలో కేటీఆర్ లాక్కొని అత్తెసరు మెజారిటీతో తొలిసారి ఎమ్మెల్యే అయ్యాడని,అలాంటి కేటీఆర్ కు రాహుల్ గాంధీని రేవంత్ రెడ్డిని విమర్శించే అర్హత లేదని అన్నారు. ఇంకోసారి ఇలాగే మాట్లాడితే కేటీఆర్ కు తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు.

## బీసీలకు చట్టబద్ధమైన "బీసీ సబ్ ప్లాన్ తక్షణమే అమలు చేయాలి

### కరీంనగర్ జిల్లా కలెక్టర్,ఆర్డీవో, ఎమ్మార్వోలకు ఫిర్యాదులిచ్చిన టిఆర్పీ నాయకత్వం.

### బీసీ సబ్ ప్లాన్ అమలు చేయకుంటే జిల్లా కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించిన రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా.




కరీంనగర్,జనవరి 07(వాయిస్ టుడే): తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పిలుపు మేరకు కరీంనగర్ జిల్లాలో రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా,జిల్లా అధ్యక్షులు గంగిపెల్లి అరుణ ఆధ్వర్యంలో కరీంనగర్ కలెక్టర్ మరియు ఆర్డీవో కార్యాలయంలో అధికారులను కలిసి ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ తరహాలోనే వెనుకబడిన తరగతుల (బీసీ) సమగ్ర అభివృద్ధి కోసం చట్టబద్ధమైన "బీసీ సబ్ ప్లానును తక్షణమే అమలు చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ డిమాండ్ చేస్తూ జిల్లా నాయకులతో కలిసి కరీంనగర్ జిల్లా కలెక్టర్ మరియు ఆర్డివో కువినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా,జిల్లా అధ్యక్షులు గంగిపెల్లి అరుణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీల సామాజిక, ఆర్థిక,విద్యా అభివృద్ధి కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయింపులు,చట్టపరమైన రక్షణ అత్యంత అవసరమని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 2014 నుంచి ఇప్పటి వరకు బీసీల కోసం బడ్జెట్లో కేటాయించిన నిధులను పూర్తిస్థాయిలో ఖర్చు చేయకుండా మిగులు బడ్జెట్ మొత్తాన్ని తిరిగి ప్రభుత్వం బీసీల నోటి కాడ బుక్కను ఎత్తుకొని పోయినట్టు ప్రభుత్వాలు బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని విమర్శించారు.కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం కాంగ్రెస్ పార్టీ బీసీలకు ప్రతి బడ్జెట్లో రూ.20 వేల కోట్లు కేటాయిస్తామని ఇచ్చిన హామీని అమలు చేయకపోవడం రేవంత్ సర్కార్ కి సిగ్గుచేటు అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ చాంద్ పాషా,జిల్లా మహిళా అధ్యక్షులు విజయ లక్ష్మి, ఉపాధ్యక్షులు సత్రం సరితా,కార్యదర్శి ఇశ్రత్ శావాలి,జిల్లా యూత్ అధ్యక్షుడు గూడెల్లి రాకేష్, జిల్లా మైనారిటీ అధ్యక్షులు మొహమ్మద్ వాజిద్, ప్రధాన కార్యదర్శి అంకుష్ పాల్గొన్నారు.



## శాతవాహన విశ్వవిద్యాలయ లా కళాశాల విద్యార్థుల రెండోరోజు నిరసన

కరీంనగర్,జనవరి 07(వాయిస్ టుడే): సాతవాహన విశ్వవిద్యాలయ లా కళాశాల (శాతవాహన యూనివర్సిటీ లా కాలేజీ) విద్యార్థులు తప్పనిసరి హాజరు నిబంధనను రద్దు చేయాలని, అందరు విద్యార్థులకు ఇంటర్నల్ పరీక్షలకు అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రెండోరోజు నిరసన కొనసాగించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ ఈ ఏడాది కొత్తగా ప్రారంభమైన ఎల్ఎల్బీ మొదటి సంవత్సరం విద్యార్థులలో సుమారు 40-50 మంది (మొత్తం 91 మందిలో) హాజరు శాతం తక్కువగా ఉండటంతో ఇంటర్నల్ పరీక్షలకు అనుమతి ఇవ్వకపోవడంపై విద్యార్థులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.నవంబర్ 2025లో మొదటి ఇంటర్నల్స్ సమయంలోనే యూనివర్సిటీ అధికారులు (ప్రిన్సిపల్ , రిజిస్ట్రార్) పోలీస్ బందోబస్తితో విద్యార్థులను పరీక్ష కేంద్రం (ఆర్ట్స్ కళాశాల) బయట నిలబెట్టారు.బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ) గైడ్లైన్స్ హైకోర్టు తీర్పులు తక్కువ హాజరు ఉన్నా పరీక్షలు రాయాలని చెబుతున్నాయని విద్యార్థులు వాదిస్తున్నారు.విద్యార్థుల ఆవేదనలు దూర ప్రాంతాల నుంచి వచ్చిన పేద, మధ్యతరగతి విద్యార్థులు హాస్టల్ సౌకర్యాలు లేకపోవటంతో బయట రూమ్లు తీసుకుని చదువుతున్నారు, ఇది హాజరు తగ్గడానికి కారణమని చెబుతున్నారు.యూనివర్సిటీలో లా కోర్సు 2025లో బీసీఐ ఆమోదంతో ప్రారంభమైంది (120 సీట్లు,2 సెక్షన్లు), కానీ సౌకర్యాలు లేకపోవటం విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేస్తోంది.డిమాండ్లు మరియు తదుపరి చర్యలుతప్పనిసరి హాజరు నిబంధన తాత్కాలికంగా రద్దు చేసి అందరికీ ఇంటర్నల్స్ అనుమతి ఇవ్వాలి.లా విద్యార్థులకు హాస్టల్ వసతి,మెస్ సౌకర్యాలు కల్పించాలి. విశ్వవిద్యాలయ వైస్‌చాన్సలర్, అధికారులు విద్యార్థులతో చర్చిస్తూ సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శించి "హాజరు నిబంధన రద్దు చేయాలి!", "అందరికీ ఇంటర్నల్స్ హక్కు!" అని నినాదాలు చేస్తూ కళాశాల ప్రాంగణంలో నిరసన కొనసాగిస్తున్నారు.యూనివర్సిటీ పరిపాలన సానుకూలంగా స్పందించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్‌ని ఆవిష్కరించిన జాగృతి అధినేత్రి కవిత



కరీంనగర్,జనవరి 07(వాయిస్ టుడే): జాగృతి జిల్లా జాగృతి ప్రధాన కార్యదర్శి మ్యాకల తిరుపతి రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను జాగృతి అధ్యక్షురాలు కవిత హైదరాబాద్ లోని జాగృతి భవన్ ఎర్పాటు చేసిన కార్యక్రమంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ జాగృతి రాజకీయ వేదికగా ఏర్పడబోతుందని ప్రజా సమస్యల పైన ప్రదానంగా పోరాటం చేస్తామని వారు అన్నారు. జనం బాటలో ప్రజా సమస్యల పరిష్కారానికి కవిత్వక్క నిరంతరం కృషి చేస్తుందని అన్నారు.గత పలకలు తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవాన్ని దేబ్బతీస్తే సహించారని దానికి ఉదహారణే కవిత చట్టసభల్లో మాట్లాడిన తీరుతో అర్ధం అయ్యిందని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు రూప్ సింగ్,కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్,జిల్లా సీనియర్ నాయకుడు రంగరవేణి లక్ష్మణ్,జిల్లా మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలు అక్కం శివరాణి, అదివాసి విభాగం జిల్లా అధ్యక్షుడు కూతడి శ్రీనివాస్,బిసి విభాగం జిల్లా శ్రీరాముల రమేష్,హుస్నాబాద్ రాజ్ కుమార్,పిన్నింటి సంగీత రెడ్డి,పోతన రూప,జంగ అపర్ణ,యండి సల్మ పాల్గొన్నారు.

## పాఠశాలను తనిఖీ చేసిన సర్పంచ్ శ్రీనివాస్



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జనవరి 7 : బోయినపల్లి మండలం తడగొండ ప్రాథమికోన్నత పాఠశాలలో సర్పంచ్ శ్రీనివాస్ ఆకస్మిక తనిఖీ ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థుల తో కలిసి భోజనం చేశారు. పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొస్తే సమస్య పరిష్కరిస్తానని అన్నారు అంత ముందు గ్రామసభ నిర్వహించగా వివిధ అంశాలపై చర్చించి గ్రామ అభివృద్ధికి తోడ్పడుతానని తెలిపారు.



## సర్పంచ్ నల్ల మోహన్ ను సన్మానించిన తూడి లచ్చన్న

బోయినపల్లి సర్పంచ్ గా ఇటీవల గెలిచిన నల్ల మోహన్ ను సామాజికవేత్త యువసేన అదినేత తూడి లచ్చన్న గ్రామ పంచాయతీ కార్యాలయం లో ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు.గ్రామ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ గ్రామ ప్రజల మన్ననలు పొందాలని ఈ సందర్భంగా లచ్చన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధు లు పాల్గొన్నారు.



## మహిళా సంఘానికి కుర్చీల వితరణ

బోయినపల్లి జనవరి 7 వాయిస్ టుడే ప్రతినిధి : బోయినపల్లి మండలం జగ్గారావు పల్లి గ్రామంలో మహిళా సంఘానికి గ్రామ సర్పంచ్ సుద్దాల మధు కుర్చీలను వితరణ చేశారు. ఎన్నికల ప్రచారంలో మహిళా సంఘ సభ్యులు తమ సమస్యలను విన్నవించుకోగా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహిళా సంఘానికి 30 కుర్చీలను ఇచ్చినట్లు సర్పంచ్ మధు తెలిపారు. అలాగే గ్రామంలో ఏ సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకువస్తే సమస్యలు పరిష్కరించి గ్రామ అభివృద్ధికి తోడ్పడుతానని తెలిపారు. ప్రజలు సహకరించి గ్రామన్ని అభివృద్ధి పథంలో నడపాలని కోరారు.

## పేద ప్రజలకు బి సి ఎం ట్రస్ట్ వరం లాంటిది

### రామన్నపేట సర్పంచ్ చింతలపల్లి కవిత వెంకటరెడ్డి



బోయినపల్లి జనవరి 7 వాయిస్ టుడే ప్రతినిధి : గ్రామీణ పేద ప్రజలకు కుదురుపాక బిసిఎం ట్రస్ట్ వరం లాంటిదని రామన్నపేట సర్పంచ్ చింతలపల్లి కవిత వెంకటరెడ్డి చెప్పారు. బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం కొదురుపాక బీ సీఎం ట్రస్ట్ కంటి దవఖాన వారి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సర్పంచ్ చింతలపల్లి కవిత వెంకటరెడ్డి ప్రారంభించారు. ఈ ఉచిత కంటి పెద్ద శిబిరంలో 150 మందికి ఉచిత పరీక్షలు చేసి, మరో కొందరికి కంటి ఆపరేషన్ ఎందుకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో సర్పంచ్ చింతలపల్లి కవిత వెంకటరెడ్డి మాట్లాడుతూ కొదురుపాక బి సి ఎం కంటి ఆస్పత్రి నిర్వాహకులు ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ వైరాగ్యం రాజలింగంబిబిరీటా బహదుర్ షా దంపతులు ఈ మారుమూల ప్రాంతంలో అధునాతన సౌకర్యాలతో కార్పొరేటు కు మించి కంటి దావకాన ఏర్పాటు చేయడం అభినందనీయమని చెప్పారు. ఇప్పటివరకు ఈ మూడేళ్ల కాలంలో 56 గ్రామాల్లో ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి పదివేల మందికి పైగా కంటి పరీక్షలు చేశారని చెప్పారు. అంతేకాకుండా 2150 మందికి సెకండ్ టి ఆపరేషన్ చేశారని చెప్పారు. గ్రామీణ పేద ప్రజలకు ఈ కంటి దవాఖాన చాలా ఉపయోగపడుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కంటివవైద్య నిపుణురాలు డాక్టర్ వైరాగ్యం రిట బహదూర్ షా, డ్యూటీ డాక్టర్ రాజేంద్రనాథ్, ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు, సీనియర్ నాయకులు చింతలపల్లి వెంకటరెడ్డి, కలంపల్లి రాములు,మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలను బీజేపీకి అప్పగించండి - అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తాం

ఎయిర్ పోర్ట్ తరహాలో జమ్మికుంట రైల్వే స్టేషన్ ను ఆధునీకరిస్తాం


ప్రత్యేక భవన సముదాయాన్ని నిర్మించి అద్దె కుటుంబాల బాధలను తొలగిస్తాం

నాయిని చెరువును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తాం

**జమ్మికుంట కాలేజీ స్టేడియానికి రూ.6.5 కోట్లు నిధుల మంజూరయ్యాయి - అతి త్వరలోనే టెండర్ ప్రాసెస్ పూర్తి చేసి పనులు ప్రారంభిస్తాం**

**రాష్ట్ర ప్రభుత్వం వద్ద నయాపైసా లేదు - కేంద్ర నిధులతోనే మున్సిపాలిటీల అభివృద్ధి సాధ్యం**

**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**



జమ్మికుంట జనవరి 7 (వాయిస్ టుడే): జమ్మికుంట డిగ్రీ కాలేజీలో సింథటిక్ స్టేడియం నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్. అనంతరం అధికారులు, కాలేజీ సిబ్బందితో సమావేశం అయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హుజూరాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలను బీజేపీకి అప్పగిస్తే... అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తానని ప్రజలకు విజ?ప్తి చేశారు. రాష్ట్రంలో, ఆయా మున్సిపాలిటీలల్లో బీజేపీ అధికారంలో లేకపోయినప్పటికీ.. కేంద్రం నుండి ప్రత్యేకంగా నిధులు తీసుకొచ్చి అనేక అభివృద్ధి పనులు చేస్తున్నామని చెప్పారు. అతి త్వరలోనే జమ్మికుంట రైల్వే స్టేషన్ ను అమ్రుత్ పథకంలో చేర్చి కరీంనగర్ తరహాలో ఆధునీకరించ బోతున్నామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం జమ్మికుంట డిగ్రీ అండ్ పీజీ కాలేజీ స్థలంలో సింథటిక్ స్టేడియం నిర్మాణానికి రూ.6.5 కోట్ల నిధులు మంజూరు చేసిన నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ స్థానిక ఆర్డీవో, తహిసిల్దార్ తో కలిసి కాలేజీ స్థలాన్ని పరిశీలించారు. సింథటిక్ స్టేడియం నిర్మాణానికి సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై కళాశాల ప్రిన్సిపల్, సిబ్బందితో సమావేశమయ్యారు. వారి సూచనలను తీసుకున్నారు. కాలేజీలోని కొంత స్థలం కబ్జాకు గురైందని, ఆ స్థలాన్ని తిరిగి కాలేజీకి అప్పగించాలని కోరారు. అనంతరం కేంద్ర మంత్రి బండి సంజయ్ బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, స్థానిక నేతలు ఆకుల రాజేందర్, రఘు తదితరులతో కలిసి మీడియాతో మాట్లాడారు...

**ముఖ్యాంశాలు...**

జమ్మికుంటలో స్టేడియం నిర్మించాలని గతంలో అనేక ప్రతిపాదనలు వచ్చాయి. వీటిని కేంద్ర మంత్రి మన్సుక్ మాండవీయను కలిసి ఆ ప్రతిపాదనలు అందజేశారు. రూ.6.50 కోట్లు మంజూరు చేశారు. అవసరమైతే మరిన్ని నిధులు తెచ్చి స్టేడియం నిర్మిస్తాం. మోదీ ప్రభుత్వం ఈ నిధులు మంజూరు చేసింది. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మాదిరిగా మోదీ ప్రభుత్వం కాగితాలకే పరిమితం కాదు. వెంటనే టెండర్ ప్రాసెస్ స్టార్ట్ చేసి పనులు ప్రారంభిస్తాం. అట్లాగే కాలేజీకి సంబంధించి కొంత స్థలాన్ని కబ్జా చేశారని ఫిర్యాదులు వచ్చాయి. కబ్జాలకు నేను పూర్తి వ్యతిరేకం. ప్రభుత్వ, ప్రైవేట్ వ్యక్తుల స్థలాల జోలికి వస్తే ఉక్కుపాదం మోపుతాం. గతంలో కరీంనగర్ లో ఇలాగే కొందరు చేస్తే పోలీసులు ఏ విధంగా వ్యవహరించారో మీకు తెలుసు. జమ్మికుంటలోనూ కబ్జాలపై చర్యలు తప్పవు. ప్రభుత్వ కాలేజీ స్థలాన్ని కాపాడతా అన్నారు.

హుజూరాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీల్లో ఛైర్మన్ బీజేపీ కాదు. రాష్ట్రంలో అధికారంలో లేము. అయినా కేంద్ర మంత్రిగా జమ్మికుంటతోపాటు హుజూరాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి పూర్తిస్థాయిలో క్రుషి చేస్తున్నా. ఇటీవల జమ్మికుంటతోపాటు హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రులకు రూ.3 కోట్ల విలువైన మెడికల్ ఎక్విప్ మెంట్స్ ను అందజేసినం. వీటితోపాటు నియోజకవర్గంలో అనేక కుల సంఘాలకు, గుడి కోసం, బడి కోసం నిధులిచ్చాం. ఈజీఎస్ పేరుతో అనేక అభివృద్ధి పనులు చేపట్టినం. జమ్మికుంట పేరుకే మున్సిపాలిటీ.. కానీ అభివృద్ధి లేదు. వర్షాలొస్తే మునిగిపోయే కాలనీలు చాలా ఉన్నాయి. అభివృద్ధికి సహకరించే వారు లేరు. ప్రతిపాదనలు పంపే వారు కూడా లేని పరిస్థితి. అందుకే కోరుతున్నా.. జమ్మికుంట మున్సిపాలిటీని బీజేపీకి అప్పగించండి. అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తా. మీవల్లే నేను ఎంపీగా గెలిచినం. మన ప్రధాన మంత్రి మోదీ నన్ను కేంద్ర మంత్రిని చేశారు. ఈ పదవి ద్వారా కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నా. కరీంనగర్ తరహాలో జమ్మికుంట రైల్వే స్టేషన్ ను అమ్రుత్ పథకంలో చేర్చి ఎయిర్ పోర్టు తరహాలో తీర్చిదిద్దుతా. జమ్మికుంట మున్సిపాలిటీని బీజేపీకి అప్పగిస్తే... నాయిని చెరువును పర్యాటక ప్రాంతంగా మారుస్తా. బోటింగ్, పార్క్ సౌకర్యం కల్పించడంతోపాటు అహ్లాదకరంగా తీర్చిదిద్దుతా. ప్రజలు ఒక్కసారి ఆలోచించాలి. ఎవరికి మున్సిపాలిటీని అప్పగిస్తే అభివృద్ధి చేస్తారో... కేంద్రం నుండి నిధులు ఎవరు తీసుకొస్తారో... ఆలోచించాలి. రాష్ట్ర ప్రభుత్వం వద్ద నయాపైసా లేదు. ఇప్పటి వరకు పైసా ఇయ్యలేదు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఓట్లేసి గెలిపిస్తే ఒరిగేదేమీ ఉండదు. కిరాయిదారుల కుటుంబాల్లో ఎవరైనా చనిపోతే.. యజమానులు వాళ్లను ఇంట్లోకి రానివ్వడం లేదు. దీంతో వాళ్లు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్, ఆర్డీవోతో మాట్లాడతా. వాళ్లు స్థలం ఇస్తే ఎంపీ నిధులతో భవన సముదాయాన్ని నిర్మించి బాధిత కుటుంబాలను ఆదుకుంటాం అని ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

## కేజీ వీల్స్ వాడకంపై ట్రాక్టర్ యజమానులకు, డ్రైవర్లకు అవగాహన సదస్సు

**రోడ్లపై ట్రాక్టర్ కేజీ వీల్స్ తో తిరిగితే కఠిన చర్యలు!**

**ఎసిపి గజ్జి కృష్ణ , సిఐ సుబ్బారెడ్డి, ఎస్సై చంద్రకుమార్**





సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా జనవరి-07 (వాయిస్ టుడే) : సుల్తానాబాద్ మండలం లో పోలీస్ స్టేషన్ లో ట్రాక్టర్ యజమానులు, సంఘం నాయకులతో కేజీ వీల్స్ రోడ్లపై తీసుకురాకూడదని సమావేశం నిర్వహించారు. ఇట్టి సమావేశానికి ఏసిపి గజ్జి కృష్ణ, హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు ఉపరితరాలకు జరిగే నష్టం, ప్రజా భద్రతకు కలిగే నష్టాలను పరిగణలోకి తీసుకుంటే, ప్రజా రవాణా రహదారులపై ట్రాక్టర్ కేజీ వీల్స్ వాడకం గణనీయమైన ప్రమాదాన్ని కలిగిస్తుందని తెలిపారు. ట్రాక్టర్ కేజీ వీల్స్ పధనైన ప్రొజెక్షన్లు రోడ్డుకు నష్టాన్ని కలిగిస్తాయన్నారు. కేజీస్ వాడకం పూర్తిగా నిషేధించమైందని ట్రాక్టర్ యజమానులు కేజీబీఎస్ రోడ్లపైకి తీసుకువస్తే జరిమాణాలు విధిస్తామని, సంబంధిత చట్ట నిబంధన ప్రకారం కేసు నమోదు చేయబడుతుందన్నారు. కేజీ వీల్స్ నడిపించడం వలన కోట్లాది రూపాయలతో నిర్మించిన రోడ్లు ధ్వంసం అవుతున్నాయని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఏసీపీ గజ్జి కృష్ణ, సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి ఎస్ఐ చంద్రకుమార్ పోలీస్ సిబ్బంది ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు

## రహదారి భద్రత ప్రతీ ఒక్కరి బాధ్యత

**- హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు**



హుజురాబాద్ జనవరి 7 (వాయిస్ టుడే): జాతీయ రహదారి భద్రత మాసోత్సవం సందర్భంగా జాతీయ రహదారి కి సంబంధించిన కారు, లారీలు, మోటార్ క్యాబ్, మ్యాక్స్ క్యాబ్, త్రీ వీలర్, ఫోర్ వీలర్ వాహనముల డ్రైవర్లకు రహదారి భద్రత పై అవగాహన సదస్సు నిర్వహించారు హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారి భద్రత మరియు ట్రాఫిక్ నియమాలులో భాగంగా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు తెలుసుకుని వాటిని ప్రతి వాహనదారుడు విధిగా పాటించిన నాడే ప్రమాదాలను నివారించవచ్చునని అన్నారు. రోడ్లపై వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు ఖచ్చితంగా పాటించాలని భద్రతా నియమాలను పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించగలమని హుజురాబాద్ వాహనముల తనిఖీ అధికారి కంచి వేణు అన్నా రు. వాహనదారులు బయటకు వెళ్లేటప్పుడు, కుటుంబ సభ్యులు తమ కోసం వెయ్యి కళ్లతో ఎదురు చూస్తుంటారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ప్రమాదాల్లో పెద్ద దిక్కును కోల్పోతే కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందన్నారు. కాబట్టి వాహనం నడిపేట ప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సూచిం చారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపేవారు సీటు బెల్టు పెట్టుకోవాలని, అతివేగం అనర్థదాయకమని, మద్యం తాగి వాహనం నడపవద్దని చెప్పారు. ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని హెచ్చరించారు. ఈ విషయాలను ప్రతి వాహనదారులు గమనించాలని సూచించారు.ఎక్కువ శాతం అధిక వేగంతో రోడ్డుపై వాహానాలను నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరుగుతుందని వాపోయారు. రోడ్డుపై వాహనాలు నడిపే ప్రతి ఒక్క వ్యక్తి రూల్స్ ను పాటించి ఇతరులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తగా వాహనాలను నడపాలని సూచించారు. ఈ రోడ్డు భద్రత ప్రతి ఒక్కరికి వాటిపై పూర్తిస్థాయి అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని చెప్పారు. రోడ్డు బద్రతపై ప్రత్యేక కార్యక్రమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించనున్నామన వివరించారు. ప్రయాణికులను గమ్య స్థానాలకు చేరవేసే ఆటోలు, జీపులు, ఇతర ప్రైవేటు రవాణా వాహనాలు పరిమితికి మించి తీస్కుళ్లకూడదని తెలిపారు. ప్రమాదాలను అరికట్టడం, వాహనా లు నడపడం, అతివేగం వల్ల దుష్పరిణామాలు, ఆ తర్వా త ఆ కుటుంబం పరిస్థితి ఎలా ఉంటుందనే అంశాలపై అవగాహన కల్పిస్తామన్నారు.డ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు నిరంతరం వాహన తనిఖీలు చేపడుతున్నామన్నారు. తాగి వాహానాలు నడిపేవారిపై కఠినంగా వ్యవహరిస్తున్నామని ఇంకా పర్యవేక్షణ పెంచి ప్రమాదాలు తగ్గించేందకు ప్రయత్నిస్తామని తెలిపారు. రోడ్డు నిబంధన లు పాటించి వాహానాలు నడిపితే ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకునేందుకు అవకాశం ఉండదన్నారు. ముఖ్య సూచనలు హెల్మెట్ ధరించండి, సీట్ బెల్ట్ పెట్టుకోండి.మొబైల్ ఫోన్ వాడకండి తాగి నడపకండి, వేరేవారిని నడవనివ్వకండి.వేగాన్ని తగ్గించండి.ట్రాఫిక్ నియమాలు పాటించండి ట్రాఫిక్ నియమాలు, సంకేతాల ప్రాముఖ్యతను తెలియజేయడం.ప్రధాన లక్ష్యలు అవగాహన కల్పించడం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది ట్రాన్స్పోర్ట్ కానిస్టేబుల్ కత్తుల నాగరాజు, హోంగార్డ్ బుర్ర సురేష్ మరియు నేషనల్ పర్మిట్ కలిగి ఉన్న లారీ డ్రైవర్స్ పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డు మరమ్మత్తుల కోసం 14 లక్షల రూపాయల నిధుల విడుదల

**మార్కెట్ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్**



బోయినపల్లి జనవరి 7 వాయిస్ టుడే ప్రతినిధి : బోయినపల్లి మార్కెట్ కమిటీ అభివృద్ధికి,మరమ్మత్తుల కోసం పద్నాలుగు లక్షల రూపాయల నిధులు మంజూరు అయ్యాయని మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్ అన్నారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కృషితో బోయినపల్లి మార్కెట్ కమిటీ అభివృద్ధి తో పాటు మరమ్మతులు కోసం ప్రభుత్వం పద్నాలుగు లక్షల రూపాయల నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.మార్కెట్ యార్డు లో కూలిపోయిన ప్రహరీ గోడ నిర్మాణం,మార్కెట్ యార్డులో కార్యాలయ పనుల మరమ్మతు కోసం నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు.కాగా నిధుల మంజూరు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు చైర్మన్ ఎల్లేష్ యాదవ్ తో పాటు వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కృతజ్ఞతలు తెలిపారు.



## బోయినపల్లి ఆటో యూనియన్ కార్యవర్గాన్ని సన్మానించిన వేములవాడ ఆటో యూనియన్ అధ్యక్షులు శ్రీనివాస్

బోయినపల్లి జనవరి 7 వాయిస్ టుడే ప్రతినిధి : బోయిన్పల్లి నూతనంగా ఎన్నుకోబడ్డ ఆటో యూనియన్ అధ్యక్షుడు ఎడపల్లి అంజయ్య తో పాటు కమిటీ సభ్యులను వేములవాడ డివిజన్ ఆటో యూనియన్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ బోయినపల్లి మండల కేంద్రం లో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఆటో కార్మికులకు ఏ సమస్య వచ్చిన వెన్నంటి ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమం లో వైస్ ప్రెసిడెంట్ కన్నం సురేష్ ,ప్రధాన కార్యదర్శి కటుకూరి అంజయ్య ,కోశాధికారి ఎడపెల్లి రాజేశం, గౌరవ అధ్యక్షులు పులి చంద్రయ్య, అలాగే ఆటో యూనియన్ సభ్యులు రామంచ సురేష్ ,అనంతుల అంజయ్య ,ఎడపల్లి లచ్చయ్య ,నల్లగొండ శ్రీనివాస్ ,ఈశ్వర్ ,పవన్ కళ్యాణ్, మనోహర్, శేఖర్ పాల్గొన్నారు.

## బోయినపల్లి శివారులో కత్తిపోట్లు కలకలం

బోయినపల్లి జనవరి 7 వాయిస్ టుడే ప్రతినిధి : బుధవారం రోజు సాయంత్రం బోయినపల్లి గ్రామ శివారులో కత్తిపొట్ల సంఘటన కలకలం రేపింది. బోయినపల్లి మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన వ్యక్తిపై అదే గ్రామానికి చెందిన వ్యక్తి కత్తితో దాడి చేసినట్లు సమాచారం. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని గాయపడ్డ వ్యక్తి ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## బిసుగిరిషరిఫ్‌లో యువతి అదృశ్యం



జమ్మికుంట జనవరి 7 (వాయిస్ టుడే): జమ్మికుంట మండలం బిజిగిరి షరీఫ్ గ్రామం లో బుధవారం ఒక యువతి అదృశ్యం కలకలం రేపింది. వివరాల లోకి వెళితే జమ్మికుంట పోలీస్ ఇచ్చిన సమాచారం ప్రకారం రాపెల్లి రమేష్ తండ్రి కనకయ్య వయసు 56 సంవత్సరాలు, గ్రామం బిసుగిరిషరిఫ్ అను అతడు బుధవారం రోజు ఉదయం అందాజ 11 గంటలకు తను మరియు తన భార్య అయిన రమ కలిసి హనుమకొండలో ఫంక్షన్ ఉండగా వెళ్లి ఇంటికి తిరిగి సాయంత్రం అందాజ మూడున్నర గంటలకు వచ్చేసరికి తన చిన్న కూతురు అయిన రాపెల్లి ప్రసన్న తండ్రి రమేష్ వయసు 23 సంవత్సరాలు ఇంట్లో కనిపించడం లేదని తమకు తెలిసిన స్నేహితులు మరియు బంధువులను విచారించగా ఆచూకీ తెలియలేదు అని తెలుపగా కేసు నమోదు చేయడమైనది అని తెలిపారు.



## సొంత గూటికి చేరిన యువనేత మద్దుల ప్రశాంత్

**కేంద్రమంత్రి బండి సంజయ్,**

**బి జె పి జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బిజెపిలో చేరిక**

జమ్మికుంట జనవరి 7 (వాయిస్ టుడే): యువ నాయకుడు మద్దుల ప్రశాంత్ పటేల్ సొంతగూటికి చేరారు. బుధవారం ఆయన హుజురాబాద్ లో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, బి జె పి పార్టీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కాషాయ పార్టీలో చేరారు. ప్రశాంత్ ను కేంద్రమంత్రి బండి సంజయ్ స్వయంగా పార్టీలోకి ఆహ్వానించారు. కృష్ణారెడ్డి బిజెపి కండువా కప్పి యువ నాయకుడు ప్రశాంత్ ను పార్టీలోకి ఆహ్వానించారు. ప్రశాంత్ గతంలో బిజెపిలో క్రియాశీలకంగా పనిచేసిన సంగతి తెలిసిందే. కరోనా కష్టకాలంతో పాటు ఇతర సందర్భాల్లోనూ పలు సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు అండగా నిలిచిన మద్దుల ప్రశాంత్ పటేల్ బిజెపిలో చేరడంతో పలువురు సంతోషం వ్యక్తం చేశారు. బండి సంజయ్ నాయకత్వంలో క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా ముందుకు సాగుతానని, ప్రజా శ్రేయసు యే ధ్యేయంగా పనిచేస్తానని ఈ సందర్భంగా బిజెపి నాయకుడు ప్రశాంత్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, పార్టీ రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ పుప్పాల రఘు, వీణవంక మండల అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్, బిజెపి జిల్లా నాయకులు చెన్నమనేని నరసింహారాజు, రామిడి ఆదిరెడ్డి, గొడుగు వినోద్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.




## బెల్ట్ షాపులను మూసివేయాలి

తొర్రూరు, జనవరి 7 వాయిస్ టుడే : బెల్ట్ షాపులను మూసివేసి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని సోమారం గ్రామస్తులు కోరారు. బెల్ట్ షాపులు మూసివేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం మండలంలోని సోమారం గ్రామంలో నిరసన తెలిపారు. అనంతరం గ్రామస్తులు సర్పంచ్ కొమురవెల్లి లింగమూర్తి కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. గ్రామంలో విచ్చలవిడిగా రెండు షాపులు కొనసాగుతున్నాయని, ఆ బెల్ట్ షాపుల్లో మద్యం తాగిన స్థానికులు అనారోగ్యం పాడిన పడుతున్నారని తెలిపారు. గ్రామంలోని కిరాణా దుకాణాల్లో తెల్లవారుజాము నుంచే బహిరంగంగానే మద్యాన్ని విక్రయిస్తున్నారని, ఎక్సైజ్‌తో పాటు పోలీసులకు తెలిసినా చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. బెల్టు షాపుల్లో రూ.20 నుంచి రూ.50 వరకు మద్యంపై అధికంగా వసూలు చేస్తున్నారని, లైసెన్స్‌డ్ మద్యం దుకాణాల ద్వారా 40 శాతం మేర విక్రయాలు జరుగుతుండగా బెల్టు షాపుల ద్వారా 60 శాతం మేర జరుగుతున్నాయని తెలిపారు. వెంటనే బెల్ట్ షాపులను మూసివేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తమ్మడపల్లి సంపత్, గ్రామస్తులు పనికర రాజు, సంతోష్ కుమార్, శ్యామ్, రాజేష్, రామకృష్ణ, రాజేశ్వర్, నవీన్ కుమార్, మార్క సాయి కిరణ్, నలమాస రాహుల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## గణతంత్ర దినోత్సవం ఏర్పట్లకు రంగ సిద్ధం

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జనవరి 7: 77 వ గణతంత్ర దినోత్సవ సెంట్రల్ ఫంక్షన్ వేడుకల లో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కొరకు వివిధ పాఠశాలల పిఅబశ్రీశ్రీఈఅబశ్రీశ్రీటి లతో పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. సింగరేణి కార్పొరేట్ ఆధ్వర్యం లో కొత్తగూడెం ప్రకాశం స్టేడియం నందు జనవరి 26 న నిర్వహించే 77 వ గణతంత్ర దినోత్సవ సెంట్రల్ ఫంక్షన్ వేడుకల లో ప్రదర్శించే సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ పై కొత్తగూడెం నందు గల వివిధ పాఠశాలల కళాశాలల నుండి వచ్చిన పిఅబశ్రీశ్రీఈఅబశ్రీశ్రీటి లతో డిఅబశ్రీశ్రీజిఅబశ్రీశ్రీఎం(పర్సనల్) లు బి.శివకేశవ రావు, ముకుంద సత్యనారాయణ పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు బుధవారమున సింగరేణి ప్రధాన కార్యాలయము నందు సమీక్షంచారు.ఈ సంధర్భముగా వారు పాఠశాలల కళాశాలల నుండి వచ్చిన పిఅబశ్రీశ్రీఈఅబశ్రీశ్రీటి లతో 77 వ గణతంత్ర దినోత్సవ సెంట్రల్ వేడుకల లో ప్రదర్శించే సాంస్కృతిక కార్యక్రమాల గురించి ఎవరెవరు ఏమేమి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శిస్తారో, ఎంత మంది విద్యార్థులు పాల్గొంటారో వివరముగా అడిగి తెలుసుకున్నారు. ఈ యొక్క వేడుకలలో మన సంప్రదాయాలు ఉట్టి పడేలా ప్రదర్శించి కార్యక్రమాన్ని విజయవంతం చేయటం లో సహాయ పడాలని అన్నారు. ఈ కార్యక్రమములో బి.శివకేశవ రావు, ముకుంద సత్యనారాయణ, డిఅబశ్రీశ్రీవై.పిఅబశ్రీశ్రీఎం కే.శివకుమార్, సీనియర్ పిఅబశ్రీశ్రీఓ ఎం.శ్రీనివాస్ కమ్యూనికేషన్ ఆఫీసర్ ఎన్.సుజ్ఞాన్, వెల్ఫేర్ పిఅబశ్రీశ్రీఏ వర ప్రసాద్, బిఅబశ్రీశ్రీఎస్‌జి కొ ఆర్డినేటర్ పి.సాయి నిరంజన్, సీనియర్ రోవర్ స్కౌట్ లీడర్లు వి.వెంకట స్వామి, ఎల్.గోపాల కృష్ణయ్య పాఠశాలల కళాశాలల నుండి వచ్చిన పిఅబశ్రీశ్రీఈఅబశ్రీశ్రీటి లు పాల్గొన్నారు.




## మిర్యాలగూడ లో గులాబీ గూబలింపు

**కాంగ్రెస్ కు గట్టిషాక్ ఇస్తున్న పట్టణ ప్రజలు**

**భవిష్యత్ బి ఆర్ ఎస్ దే...**

**బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్దార్థ**

మిర్యాలగూడ జనవరి 7 (వాయిస్ టుడే): మిర్యాలగూడ టౌన్ 27 వార్డు కాంగ్రెస్ వార్డు ఇంచార్జ్ రేబెల్లి లోహిత్ కాంగ్రెస్ కు హ్యాండ్ ఇచ్చి కారు పార్టీలో చేరారు. గులాబీ కండువా కప్పి బి ఆర్ ఎస్ పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్దార్థ. ఈ సందర్భంగా మిర్యాలగూడ బి ఆర్ ఎస్ పట్టణ ముఖ్య నేతలు ఎడవెల్లి శ్రీనివాస రెడ్డి, అన్నబీమోజు నాగార్జున చారి, ఎండి.ఇలియాస్ ఖాన్, పెద్ది శ్రీనివాస్ గౌడ్ ల సమక్షంలో బి ఆర్ ఎస్ పార్టిలో చేరారు. అనంతరం వారు మాట్లాడుతూ రోజు రోజుకి కాంగ్రెస్ పార్టీ పూర్తిగా బలహీనపడిపోతుందని, రాబోయే భవ్యిషత్తు అంతా బి ఆర్ ఎస్ దే నని స్పష్టం చేశారు.కావున పార్టీ సంస్థాగత నిర్మాణానికి అందరూ కృషి చేయాలనీ దానికి రానున్న మున్సిపల్ ఎన్నికలు చిహ్నం కావాలని కోరారు.. కాంగ్రెస్ పార్టీ తరపున పోటి చేసే అభ్యర్థులకు ఇచ్చిన హామీలు ఏమైనాయని నిలదీయాలని సూచి0చారు.ఏ ఒక్క హామీ అయిన పూర్తిస్థాయిలో నెరవేర్చకుండా పూటకో మాట మారుస్తున్నారని ధ్వజమెత్తారు.. అదేవిధముగా మనకు ఇప్పటి వరకు అధికార కాంగ్రెస్ పార్టీ పడిన బాకిని కరపత్రాల రూపంలో ఇంటింటికి పంచి వారు మన బాకీని వెంటనే అమలు చేసేలా డీమాండ్ చేయాలనీ పిలుపునిచ్చారు. కార్యక్రమములో పద్మశెట్టి కోటేశ్వర రావు,పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, లింగంపల్లి చీరంజీవి, ఎండి.షోయబ్,పునాటి లక్ష్మనారాయణ, కోల రామస్వామి, కంచి సత్యనారాయణ, నల్లగంతుల నాగభూషణం, యర్రమళ్ళ దినేష్,దోనేటి సైదులు, శ్రినాద్, జీవన్, వడ్డేపల్లి శ్రీనివాస్, హరి, తరుణ్, బాచి,కూరపాటి సాంబశివ రావు, సిరసనగండ్ల ఈశ్వర్ చారి, మీసాల జగదీష్ నాంపల్లి యేసు, నరేష్‌పార్టీలో చేరిన వారు స్వాతి, ప్రదీప్, కృష్ణ, సతీష్, నవీన్, గణేష్,కార్ల యల్లయ్య, శ్రీను, నాగయ్య, బంగారితదితరులు ఉన్నారు.

# అనాథ పిల్లలను ఆదరించాలి

తొర్రూరు, జనవరి 7 వాయిస్ టుడే : ఏ కారణం చేతనైనా అనాథలైన పేద, దిక్కులేని,బంధువుల ఆదరణలేని బాలబాలికల పట్ల సమాజంలోని ప్రతి ఒక్కరూ సానుభూతితో ఉండి, పెద్ద మనస్సుతో తమ తమ శక్తి మేరకు వారిని ఆదరించాలని చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రటరీ దొనికెన కుమారస్వామి విజ్ఞప్తి చేశారు. ప్రపంచ యుద్ధ అనాథ బాలల దినోత్సవం సందర్భంగా మంగళవారం రాత్రి తొర్రూరు డివిజన్ కేంద్రంలోని సెయింట్ పాల్ స్కూల్ లోని స్నేహ నివాస్ అనాథశ్రమంలోని పిల్లలకు నిత్యావసర వస్తువులను అనుమాండ్ల మాధవరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ సహకారంతో ఆయన అందించారు.అనంతరం కుమారస్వామి,ఎనమాల రాకేష్ లు సంయుక్తంగా మాట్లాడుతూ సమాజంలో తమ చుట్టూ ఇంత మంది ప్రజాబంధువులు ఉండగా ఎవ్వరూ అనాథలు కాదని, ఆ ప్రజా బంధువులు,సమాజం ఏమాత్రం పట్టించుకోకుండా గాలికి వదిలేసినప్పుడే పిల్లలు అనాథలవుతారని అన్నారు. మన సమాజంలో అనుమాండ్ల తిరుపతిరెడ్డి లాంటి ఎంతో మందిలో ఇంకా దాతృత్వభావన, సేవా సహకార గుణం, సానుకూల దృక్పథం, త్యాగ గుణం, మానవత్వం లాంటి గొప్ప గుణాలు మిగిలే ఉండగా పిల్లలకు అలాంటి పరిస్థితి ఏర్పడదని అన్నారు.

దేశ వ్యాప్తంగా ఎక్కడైనా అనాథ పిల్లలను ఎవరైనా గుర్తిస్తే, వారిని చేరదీసి చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రటరీ దొనికెన కుమారస్వామి సెల్ ఫోన్ నంబర్ 9441634761 కు తెలియజేస్తే వారికి తగిన పోషణ, కావలసిన రక్షణ, ఆరోగ్య, విద్యా, భద్రత, తదితర సదుపాయాలను కల్పించడం జరుగుతుందని తెలిపారు.



అనాథలుగా ఉన్న బాలబాలికలు ఎవ్వరూ మేము అనాథలమని భావించరాదని, ఆత్మవిశ్వాసం కోల్పోకూడదని, అసంతృప్తితో నిరాశగా ఉండకూడదని తెలిపారు. చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం, అనుమాండ్ల మాధవరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ లాంటి దాతల తోడ్పాటుతో ఎల్లవేళలా ఆ పిల్లలకు వెన్నంటే ఉంటుందని, వారి లక్ష్య సాధన కోసం ఎప్పుడూ కృషి చేస్తూ ఉంటుందని చెప్పారు. యుద్ధం కారణంగా అనాథలుగా మారే వారి సంఖ్య చాలా తక్కువేనని, ఒకవేళ అలా జరిగినా అది ఒక మంచి ఉద్దేశం, ఒక లక్ష్యం, జాతి, దేశ రక్షణ కోసమై ఉంటుందని, కానీ కొన్ని కారణాలు, సంఘటనలు, సందర్భాలు, బాధ్యతారాహిత్య చర్యలు, తదితర ప్రస్తావించడానికి కూడా సమంజసంగాలేని తప్పిదాలు అవలంభించడం వలన కొంత మంది పిల్లలు అనాథలుగా మారుతున్నారని, ఈ చర్యలు చాలా బాధాకరమని, దీనిని పౌరులందరూ ఆక్షేపించాలని సూచించారు. పిల్లలను అనాథలుగా చేసే హక్కు చట్ట ప్రకారం ఎవ్వరికీ లేదని, దీనిని ప్రతి ఒక్కరూ ఖండించాలని, ఇలాంటి సంస్కృతిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవ్వరూ ప్రోత్సహించరాదని తెలిపారు. ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ అమర్, స్నేహ నివాస్ పిల్లలు, అనాథశ్రమం సూపర్వైజర్ సిస్టర్ జెన్నీ, ఎన్నమనేని శ్రీనివాసరావు, ప్రవీణ్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



## పెద్దఅవుటపల్లి జోసఫ్ తంబి మహోత్సవాలకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ కు ఆహ్వానం

కృష్ణా జిల్లా ఉంగుటూరు మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెద్దఅవుటపల్లిలో సెయింట్ జోసఫ్ తంబి 81వ వర్ధంతి మహోత్సవాలు జనవరి 13 నుంచి 15వ తేదీ వరకు వైభవంగా జరగనున్నాయి. ఈ వేడుకలకు హాజరుకావాల్సిందిగా గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు ను పుణ్యక్షేత్ర రెక్టర్ ఫాదర్ పాలడుగు జోసఫ్ ఎమ్మెల్యేను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. మూడు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల విశిష్టత, భక్తుల కోసం చేస్తున్న ఏర్పాట్లను ఈ సందర్భంగా ఫాదర్ జోసఫ్ వివరించారు. ప్రతి ఏటా ఈ వర్ధంతి మహోత్సవాలకు రాష్ట్రం నలుమూలల నుండి భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తారని, ఈ ఏడాది కూడా వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉంగుటూరు మండల పార్టీ అధ్యక్షులు కొలుసు రవీంద్ర, తెలుగుదేశం పార్టీ నాయకులు మున్నా రామకృష్ణ, కుందేటి చంద్రశేఖర్, రెబ్బా తంబి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలు వెలికితీయడంలో వాయిస్ టుడే ముందంజ

వేములపల్లి జనవరి 7 (వాయిస్ టుడే ): ప్రజా సమస్యలు వెలికి తీయడంలో వాయిస్ టుడే తెలుగు దిన పత్రిక ముందంజలో ఉందని వేములపల్లి సర్పంచ్ పుట్టల సందీప్ కుమార్ పంచాయతి కార్యదర్శి గజ కంటి శ్రవణ్ కుమార్ లు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో వాయిస్ టుడే తెలుగు దినపత్రిక 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించి మాట్లాడారు. పత్రిక అనతి కాలంలోనే విశేష ప్రజాదరణ పొందిందని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుండెబోయిన మల్లయ్య యాదవ్ సిపిఐ మండల కార్యదర్శి జిల్లా యాదగిరి.బొస్క పరమేష్ తదితరులు పాల్గొన్నారు



## రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన కార్యాచరణ చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జనవరి 7: జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్టమైన కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఐడిఓసి లోని కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జూమ్ మీటింగ్ ద్వారా జిల్లా స్థాయి రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రహదారుల భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు లఘు చిత్రాలను రూపొందించి సినిమా థియేటర్లలో ప్రదర్శించాలన్నారు. అలాగే ప్రతి సంవత్సరం జనవరి నెలలో నిర్వహించే జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా రోడ్డు భద్రతకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాలపై జిల్లా వ్యాప్తంగా విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా పాఠశాలలు, కళాశాలలు, గ్రామాలు, పట్టణాల్లో రోడ్డు భద్రత అవగాహన ర్యాలీలు, శిక్షణా కార్యక్రమాలు, వాహనదారులకు అవగాహన శిబిరాలు నిర్వహించాలని తెలిపారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం, వేగ నియంత్రణ, మద్యం సేవించి వాహనాలు నడపకూడదనే అంశాలపై ప్రత్యేక ప్రచారం చేపట్టాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా రహదారులపై ఉన్న గుంతలను వెంటనే గుర్తించి పూడ్చేందుకు తగిన చర్యలు చేపట్టాలని తెలిపారు.రహదారులపై గుంతలను పూడ్చే బాధ్యత సంబంధిత ప్రతి శాఖకూ ఉందని అన్నారు. తరచుగా ప్రమాదాలు జరుగుతున్న బ్లాక్ స్పాట్లను గుర్తించి వాటి నివారణకు అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని, ఇందుకు అనుగుణంగా బ్లాక్ స్పాట్ల మ్యాప్‌ను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. కొత్తగూడెం పట్టణంలో రైల్వే స్టేషన్ పరిసరాలు లక్ష్మదేవిపల్లి మోర్ సూపర్ మార్కెట్ వద్ద ట్రాఫిక్ సిగ్నల్ లైట్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అలాగే కొత్తగూడెం పట్టణంలోని ఫుట్‌పాత్‌ల వెంట ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్న చిరు వ్యాపారులను అనువైన ఇతర ప్రాంతాలకు తరలించేందుకు తగిన స్థలాన్ని గుర్తించాలని అన్నారు. భద్రాచలం అంబేద్కర్ సెంటర్‌లోని ట్రాఫిక్ సిగ్నల్ లైట్లను మరమ్మత్తులు చేసి సక్రమంగా పనిచేసేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు పోలీస్, ఆర్ అండ్ బీ, వైద్య శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుని చట్ట ప్రకారం జైలు శిక్షలు విధించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో అవసరమైన భద్రతా చర్యలు అమలు చేయాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించేలా పోలీస్ శాఖ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని ఆదేశించారు.

# రాష్ట్రంలో టెంపుల్ సర్క్యూట్ ఏర్పాటుకు కృషి

**రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**భద్రకాళి మాడ వీధి పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలన**

**సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డితో కలిసి ప్రత్యేక పూజలు**

హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: రాష్ట్రంలో టెంపుల్ సర్క్యూట్ ఏర్పాటు కు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. బుధవారం హన్మకొండ పరిధి భద్రకాళి ఆలయ ప్రాంగణంలో కొనసాగుతున్న మాడ వీధి పనులను ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి తో కలిసి మంత్రి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి సమర్థవంతంగా చేపట్టుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొగులేటి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి విన్నపం మేరకు ముఖ్యమంత్రి భద్రకాళి ఆలయాన్ని మహా అద్భుతంగా తీర్చిదిద్దాలని శాస్త్రయుక్తంగా భద్రకాళి ఆలయానికి మరింత వన్నె తెచ్చే విధంగా అభివృద్ధి చేయడం,మాడ వీధులతో పాటు అంతర్గత పనులను ప్రభుత్వం చేపట్టడం జరిగిందని అన్నారు. మాడ వీధులకు సంబంధించిన ఆవిర్భావ పనులను అధికారులతో కలిసి పరిశీలించడం జరిగిందని.. ఇందుకు అవసరమైన నిధులను ముఖ్యమంత్రి వారం రోజుల క్రితమే మంజూరు చేశారని మంత్రి గుర్తుచేశారు.



ఈ రాష్ట్ర ప్రభుత్వం గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్న ప్రాంతాలన్నింటిని అనగా బాసర నుండి భద్రాచలం వరకు ఈ జిల్లాలలో ఉన్న ప్రధానమైన దేవాలయాలన్నింటిని పూర్తిగా అభివృద్ధి చేస్తూ ఒక టెంపుల్ సర్క్యూట్ గా ఏర్పాటు చేయాలని, రాష్ట్రం నుండి వచ్చే భక్తులే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి, దేశ విదేశాల నుండి వచ్చే భక్తులకు కూడా టెంపుల్ సర్క్యూట్ ఈ దేశంలోనే కాకుండా ఇతర దేశాలలో ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా ఆలయాలకు సంబంధించిన అనుసంధానాన్ని ఈ ప్రభుత్వం ఎలా చేసింది అనే విధంగా అభివృద్ధి చేయాలన్న దృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి ఈ జిల్లాలలో ఉండే ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్యేలు, మంత్రులకు ఇప్పటికే తెలియజేయడం జరిగిందన్నారు. ఇందుకు సంబంధించిన డిపిఆర్ ను రూపొందించడానికి రాబోయే కొద్ది రోజుల్లోనే ఒక కమిటీని నిర్మాణం చేసి ఈ కమిటీతో డిపిఆర్ తయారు చేసి ఒక సంస్థను ఏర్పాటు చేసి ఖర్చుకు వెనుకాడకుండా ఈ పుణ్యక్షేత్రాలతో పాటు ఎకోటూరిజంగా ఉన్న అనేక అటవీ ప్రాంతాలను కలుపుతూ గిరిజన ప్రాంతాలు ఎక్కువగా ఉన్న ఈ ప్రాంతాన్ని టూరిస్ట్ లు ఇతర ప్రాంతాలకు,విదేశాలకు వెళ్లవలసిన అవసరం లేకుండా ఉండే విధంగా దైవ క్షేత్రాలను ఒకే మార్గంలోకి తీసుకువచ్చి అభివృద్ధి చేసేవిధంగా ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తుందని పేర్కొన్నారు. అందులో భాగంగానే భద్రకాళి ఆలయం కూడా ఉంటుందని.. ఎమ్మెల్యే నాయిని పట్టుబట్టి మాడ వీధులు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి తో పాటు తనను కూడా ఒప్పించి అందుకు చొరవ చూపారని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. అంతకు ముందు ఆలయానికి చేరుకున్న మంత్రికి అర్చకులు పూర్ణకుంభం తో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేసి అమ్మవారి శేష వస్త్రంతో పాటు ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య,నగర మేయర్ గుండు సుధారాణి,ఎమ్మెల్యే లు నాయిని రాజేందర్ రెడ్డి,రేవూరి ప్రకాష్ రెడ్డి,హన్మకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద,బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్,ఈవో సునీత,తదితరులు పాల్గొన్నారు.

